

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## సమగ్రభూసర్వేని పరిశీలించిన జాయింట్ కలెక్టర్



**కలువాయి నవంబర్ 29 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్రభూసర్వేని జాయింట్ కలెక్టర్ కూర్మానాద్ మంగళవారం కలువాయి మండలంలోని చిన గోపవరం చింతలపాలెం గ్రామాలలో జరుగుతున్న భూ సమగ్ర సర్వేని పరిశీలించారు.పేస్ -3లో ఎంపికైన ఉయ్యాలపల్లి ,మాదన్నగారిపల్లి సమగ్రభూసర్వే వివరాలను సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.అనంతరం కుల్లూరు,మాదన్నగారిపల్లి సచివాలయాలను తనీఖీ చేసి రికార్డులు పరిశీలించారు.ఈ సందర్భంగా సచివాలయ రెవిన్యూ సిబ్బందికి పలు సూచనలు సలహాలు తెలియజేశారు.ఆయనతోపాటు కలువాయి తహసిల్దారు సోమ్లానాయక్,రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

## వైసిపి అరాచకాల్ని ఇంటింటికి వెళ్లి తెలియజేయాలి




**కావలి, నవంబరు 29 ప్రభాతవార్త** వైసిపి జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని గద్దెదించేందుకు టిడిపి కార్యకర్తలు శక్తివంచన లేకుండా కష్టపడి పనిచేయాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర పిలుపునిచ్చారు. కావలి పట్టణ మన్నెం గోపాల్‌రెడ్డి కళ్యాణమండపంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 'ఇదేమి ఖర్మ రాష్ట్రానికి' అన్న ఆర్‌టిఎస్ ట్రైనింగ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బీద రవిచంద్ర ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. ప్రజలకు, పార్టీకి మధ్య వారధిగా వున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తల వల్లే జగన్‌రెడ్డిని గద్దెదించడం సాధ్యమవుతుందన్నారు. రోజురోజుకు వైసిపి అరాచకాలు తీవ్ర స్థాయిలో పేట్రేగిపోతున్నాయన్నారు. వైసిపి ప్రభుత్వ దౌర్జన్యాలకు, అవినీతి, దోపిడీ పట్ల ప్రజలు కసితో రగిలిపోతున్నారన్నారు. టిడిపి నేతలు, కార్యకర్తలు ఇంటింటికి తిరిగి వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను, అరాచకాలను ఎండగట్టాలన్నారు. తెలుగుదేశ ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు తెలియజేయాలన్నారు. తెలుగుదేశం పార్టీని క్షేత్ర స్థాయిలో పటిష్టపర్చాలన్నారు. వైసిపి ప్రభుత్వంపై ప్రజల్లో పెద్దఎత్తున వ్యతిరేకత వుందన్నారు. ఈ అరాచక ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. నారా చంద్రబాబునాయుడును తిరిగి ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించేందుకు క్రింది స్థాయి నుండి కష్టపడాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయి నుంచి టిడిపి నేతలు, కార్యకర్తలు కష్టపడి పనిచేస్తేనే ఆశించిన ఫలితాలు దక్కుతాయన్నారు. 2009 ఎన్నికలలో కావలి నియోజకవర్గంలోని సీనియర్ నేతలకు ఎదురొడ్డి పోరాడామని గుర్తు చేశారు.2005లో మండల, మున్సిపల్ ఎన్నికలు చూశామన్నారు. అప్పటి అల్లూరు నియోజకవర్గం మొత్తం స్వీప్ చేశామన్నారు. గతంలో ఐదారు సార్లు ఇంటింటికి తిరిగి టిడిపిని గెలిపించాలని కోరడం జరిగిందన్నారు. నేడు కూడా ఇంటింటి బాట చేపట్టడంతో పాటు ఐటిడిపి, తెలుగు యువత సంఘాల కష్టం తోడైతే కావలి నియోజకవర్గంలో మెరుగైన ఫలితాలు దక్కుతాయన్నారు. పార్టీ నిర్మాణంతో పాటు పార్టీ గెలుపు కోసం కూడా కసిగా పనిచేయాలన్నారు. రానున్న ఎన్నికలలో కావలి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి భారీ మెజార్టీ సాధించేలా ప్రతి ఒక్కరు ఇప్పటి నుంచే కష్టపడాలన్నారు. కావలి నియోజకవర్గంలో టిడిపిని ఓడించాలని వైసిపి నేతలు రాత్రింబవళ్లు వ్యూహాలు రచిస్తున్నారన్నారు. అయితే ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీల మద్దతు తెలుగుదేశం పార్టీకి పుష్కలంగా వుందన్నారు. టిడిపి అధిష్టానం మనకు ఇచ్చిన బాధ్యతలను ప్రతి ఒక్కరు సమర్ధవంతంగా నిర్వర్తించాలన్నారు. కమిటీలను బలోపేతం చేయాలన్నారు. బూత్ కన్వీనర్లు, వార్డు సభ్యులు సమిష్టిగా కలిసి పనిచేయాలన్నారు. కావలి నియోజకవర్గంలో వైసిపిని చిత్తుచిత్తుగా ఓడించాలనే కసి ప్రజల్లో బాగా నాటుకుపోయిందన్నారు. అందుకు మన ప్రయత్నం, కష్టం తోడైతే తెలుగుదేశం పార్టీ విజయదుంధుభి మోగించడం ఖాయమని బీద రవిచంద్ర తనదైన శైలిలో మాట్లాడి అందరిని ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, కందుకూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇంటూరు నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ చెంచలబాబు యాదవ్, నెల్లూరు నగర మాజీ మేయర్ తాళ్ళపాక అనూరాధ, తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి, మత్స్యకార రాష్ట్ర నేత కొండూరు పాల్‌శెట్టి, రాష్ట్ర, పార్లమెంటు, నియోజకవర్గ, అనుబంధ విభాగాల నాయకులు, క్లస్టర్, యూనిట్, డివిజన్ ఇన్‌చార్జులు, బూత్ కన్వీనర్లు, ముఖ్యనేతలకు ఆర్‌టిఎస్ విధి విధానాలపై ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది.

## గ్రామాలలో వైద్యసేవలపై వరల్డ్‌బ్యాంకు ఆరా



**కోవూరు నవంబర్ 29 ప్రభాతవార్త** కోవూరు మండలం మోడే గుంట గ్రామంలోని వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్‌ను మంగళవారం వరల్డ్‌బ్యాంకు బృందం సభ్యులు డాక్టర్ సతీష్ ,జిల్లా నోడల్ అధికారి బ్రహ్మేశ్వరనాయుడులు ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా వారు ఆరోగ్య సిబ్బందితో మాట్లాడుతు ప్రపంచ బ్యాంకు నిబంధనల ప్రకారం అన్ని రకాల వైద్యసేవలు ప్రజలకు అందిస్తున్నారని ప్రశ్నించారు. అదే విధంగా ఏఏ సేవలు వారికి అందుతున్నాయన్న విషయాన్ని కూడా వారు విచారించారు.అనంతరం రికార్డు రిజిష్టర్లు పరిశీలించి ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈకార్యక్రమంలో ఇనమడుగు వైద్యాధికారి డాక్టర్ రవి బాబు, ఆరోగ్యసిబ్బంది,ఆశాకార్యకర్తలున్నారు.

## మేలు జాతి పశుఉత్పత్తిపై దృష్టి సారించాలి




**కోవూరు నవంబర్ 29 ప్రభాతవార్త** రైతులు పాల ఉత్పత్తిని గణనీయంగా పెంచేందుకు మేలు జాతి పశువులపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని డిఎల్‌డిఎ ఛైర్మన్ విజయ్‌కుమార్ తెలిపారు.కోవూరు మండలం కొత్తూరులోని డిఎల్‌డిఎ కేంద్రంలో మంగళవారం మగదూడలను పంపిణీ చేసే కార ్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మేలు జాతి పశువుల వృద్ధికొరకు ప్రభుత్వం కూడా ప్రత్యేక దృష్టి సారించదని అన్నారు.డిఎల్‌డిఎ ఇఒ డాక్టర్ సోమయ్య మాట్లాడుతు పాడిరైతులు ఈ విషయంలో ప్రతే ్యకంగా అవగాహన చేసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా ఇందుకూరుపేట మండలంలోని కొరుటూరు ,మైపాడు గ్రామాలలోని రైతులు ఈ ప్రసాద్ ,ఎస్ లక్ష్మయ్యలకు రాష్ట్రీయ గోకుల్ మిషన్‌లో భాగంగా మగదూడలు పంపీణి చేశారు.ఈకార్యక్రమంలో ఇందుకూరుపేట అసిస్టెంట్ డైరక్టర్ డాక్టర్ మురళీకృష్ణ,మైపాడు డాక్టర్ అస్లాంఅక్తర్,రైతులున్నారు.

## జగనన్న ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి



**కావలి, నవంబరు 29 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాకంగా చేపట్టిన జగనన్న ఇళ్ళ నిర్మాణాల్ని వెంటనే పూర్తి చేయాలని కావలి ఆర్డీవో, మున్సిపల్ స్పెషలాఫీసర్ శీనానాయక్ ఆదేశించారు.మంగళవారం కావలి మున్సిపాల్టీ పరిధిలోని ముసునూరు జగనన్న మెగా లేఅవుట్‌ను ఆయన పరిశీలించారు. జగనన్న ఇళ్ల నిర్మాణాల్ని పూర్తి చేసి లబ్దిదారులకు అందజేసేందుకు సంసిద్ధం చేయాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ బి.శివారెడ్డి పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటూ క్రీడల్లోనూ రాణించాలి

**నెల్లూరు,నవంబరు29 ప్రభాతవార్త-విద్య** విద్యార్థులు చదువుతోపాటూ క్రీడల్లోనూ రాణించాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ ్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డి క్రీడాప్రాంగణంలో నిర ్వహించిన సిఎం ప్రైజ్‌మనీ టోర్నమెంట్ ప్రారంబోత్స వకార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిదిగా పాల్గొని ప్రారంబించారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి మాట్లాడుతు గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులనుసైతం ప్రోత్స హించటంలో భాగంగా గ్రామస్థాయినుండి జగనన్న క్రీడాసంబరాలు కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగిందన్నారు. రాష్ట్రంలో క్రీడలు, క్రీడాకారులను ప్రోత్స హించేందుకు ప్రత్యేక ప్రణాళికతో చర్యలు చేపడుతున్నామన్నారు. విద్యార్థులను వారి తల్లిదండ్రులు చదువులతో పాటూ క్రీడల్లోకూడా రాణించేలా ప్రోత్స హించాలని కోరారు. క్రీడలతో మానశిక, శారీరక దృడత్వం ఏర్పడుతుందని, అసనిన దేహాలకు క్రీడలు



ఆహ్లాదాన్ని, ఆనందాన్ని అందిస్థాయాన్నరు. క్రీడల్లో రాణించే వారు అన్నీ రంగాల్లో అజేయంగా నిలుస్తారన్నారు. విద్యార్థుల్లో మానశిక ఉల్లాసాన్ని పెంపొందచేందుకు ప్రతిఏటా ఈ క్రీడా సంభరాలను నిర్వహించేందుకు తన వంతు కృషిచేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాస్థాయి పోటీల్లో సత్తా చాటిన వారు రాష్ట్రస్థాయి సిఎం కప్-2022 లో విజయకేతనం ఎగురవేసి జిల్లా ఖ్యాతిని పెంచాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ కూర్మానాద్ మాట్ ్లడుతు నేటి యా ంత్రిక జీవితంలో విద్యార్థులకు చదువులతోపాటూ వ్యాయామం, క్రీడలు అవసరమన్నారు.

క్రమం తప్పకుండా క్రీడల్లో పాల్గొనేవారికి శారీరక రుగ్మతులు దరిచేరవని పేర్కొన్నారు. తొలుత క్రీడాకారులు మంత్రికి క్రీడావందనం చేశారు. శాంతి కపోతాలను ఎగురవేసి వాలీబాల్, కబడ్డీ, క్రికెట్ వంటి క్రీడా పోటీలను లాంచనంగా ప్రారంభించారు. కాగా వాలీబాల్ పురుపుల విభాగంలో కోవూరు, నెల్లూరు రూరల్ జట్లు ఫైనల్స్‌కు చేరుకోగా మహిళల విభాగంలో ప్రధమస్ధానాన్ని కోవూరు, ద్వితీయస్ధానాన్ని సర్వేపల్లి జట్లు దక్కించుకున్నాయి. కబడ్డీ పురుషుల విభాగంలో కోవూరు, నెల్లూరు జట్లు ఫైనల్స్‌కు చేరుకోగా మహిళా జట్ల ఫలితాలు రావాల్సి ఉంది. క్రికెట్ పురుషుల విభాగంలో నెల్లూరు రూరల్, అర్బన్, కందుకూరు, కావలి జట్లు సెమీ ఫైనల్స్‌కు చేరుకున్నాయి. జిల్లాలోని 8 నియోజకవార్గలనుండి పెద్దసంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో నుడా ఛైర్మన్ మక్కాల ద్వారకానాద్, డిఆర్‌డిఏ పిడి సాంబశివారెడ్డి, చీఫ్‌కోచ్ యతిరాజ్, జిల్లా వైద్యాదికారి ఓ పెంచలయ్య, ఆర్ఐఓ వరప్రసాద్, ఆర్‌జేడి సుబ్బారావు, మహేంద్రరెడ్డి, వైకాపా రూరల్ నియోజకవర్గ ఇన్‌చార ్జ కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, స్పోర్ట్స్ అధారిటి డైరెక్టర్ కాలువ నర్సింహులు, ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాలు త్వరగా కల్పించాలి

**గుడ్లూరు, నవంబరు 29, ప్రభాతవార్త** రామాయపట్నం పోర్టు నిర్వాసితులకు సంబంధించి నిర్మిస్తున్న పునరావాస కాలనీల్లో చేపట్టాల్సిన మౌలిక సదుపాయాలను, గృహనిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఏవీఎన్ చక్రధర్‌బాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు, కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక, రామాయపట్నం పోర్టు ఎండీ ప్రతాప్‌రెడ్డిలతో కలసి రామాయపట్నం పోర్టు పరిదిలోని నిర్వాసిత గ్రామాలైన మొండివారిపాలెం, రావులవారిపాలెం గ్రామాలకు సంబంధించి నిర్మిస్తున్న ఆర్‌అండ్ఆర్ కాలనీని సందర్శించి ఆర్‌అండ్ఆర్ కాలనీలో చేపడుతున్న పునరావాస పనులను పరిశీలించారు.

చేపడుతున్న పునరావాస పనుల వివరాలు,



ప్యాకేజీ పురోగతి, భూసేకర పక్రియ పురోగతి తదితర అంశాలకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్, అధికారులను అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, విద్యుత్, తాగునీటి వసతి, విద్య, వైద్య తదితర వసతులతో ఆర్‌అండ్ఆర్ కాలనీలో చేపడుతున్న పునరావాస పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు అధికారులతో కలసి పోర్టు నిర్మాణ పనులను పరిశీలించిపోర్టు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని పోర్టు అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట రామాయపట్నం పోర్టు లైజనింగ్ అధికారి ఐవి రెడ్డి, భూసేకరణ డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ పద్మావతి, గుడ్లూరు, తహాశీల్దార్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు బ్యాంకు రుణాలు ఇవ్వాలి

**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 29, ప్రభాతవార్త:** జిల్లాలోని రైతులకు మేలు జరిగే విధంగా బ్యాంకుల రుణ పరిమితులు నిర్ధారించి వారికి రుణాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్. చక్రధర్‌బాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ వారి క్యాంపు కార్యాలయంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సాంకేతిక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. జిల్లాలో జలవనరులు



పుష్కలంగా ఉన్నాయని సాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేవన్నారు. రైతులు పెద్ద ఎత్తున వివిధ రకాల పంటలు సాగు చేసేందుకు బ్యాంకులు అన్ని విధాల తోడ్పడాలన్నారు. రైతులు వారిరి పండించే పలు రకాల పంటలకు అవసరం మేరకు రుణాలను ఉదారంగా అందించాలన్నారు. వచ్చే 2023-24 ఆర్థిక సంవత్సరంలో రైతులకు మేలు కలిగే విధంగా ఖరీఫ్, రబీ పంటలకు సాగు పెట్టుబడి ఆధారంగా రుణ పరిమితులు నిర్ణయించి ప్రతిపాదనలను రాష్ట్ర స్థాయి కమిటీకి పంపించాలన్నారు. అలాగే రొయ్యలు, చేపలు తదితర మత్స్య సంపద సాగుకు, ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు తదితర పశువులు కొనుగోలుకు పెట్టుబడి రుణాల పరిమితులను వాస్తవానికి దగ్గరగా ఉండేలాగున నిర్ధారించి ప్రతిపాదనలు పంపాలన్నారు. రాష్ట్ర స్థాయి సాంకేతిక కమిటీ ఆమోదించిన రుణ పరిమితులను అన్ని బ్యాంకు శాఖలకు పంపి సజావుగా అమలయ్యేలా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో డీసీసీ బ్యాంకు సీఈవో శంకర్‌బాబు, జనరల్ మేనేజర్ సరిత, బిజిఎం దయాకర్‌రెడ్డి, ఎల్‌డీఎం శ్రీకాంత్ ప్రదీప్‌కుమార్, డీడీఎం రవిసింగ్, డీసీవో తిరుపాల్‌రెడ్డి, మత్స్యశాఖ జెడీ నాగేశ్వరరావు, జిల్లా ఉద్యాన అధికారి సుబ్బారెడ్డి, రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు సి.ఎస్.ఆర్.కోటిరెడ్డి పాల్గొన్నారు.

# ప్రజా మరుగుదొడ్ల నిర్వహణ ఆదర్శంగా చేపట్టండి

**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 29, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సామాజిక, ప్రజా మరుగుదొడ్ల నిర్వహణను అత్యంత ప్రణాళికాబద్ధంగా చేపట్టి ప్రజలకు సౌకర్యవంతంగా తీర్చిదిద్దాలని కమిషనర్ డి.హరిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి నగరవ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న వివిధ ప్రజా మరుగుదొడ్లను కమిషనర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ రూపొందించిన టాయిలెట్ 2.0 కార్యక్రమంలో భాగంగా నూతన మరుగుదొడ్ల నిర్మాణం, మరుగుదొడ్ల ఆధునీకరణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పూర్తి కాబడిన మరుగుదొడ్లను వీలున్నంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. నూతన మరుగుదొడ్ల నిర్మాణంలో దివ్యాంగులకు అవసరమైన వసతులు, చిన్న పిల్లల కోసం సౌకర్యాలతో పాటు, మహిళలకు అవసరమైన శానిటరీ నాప్‌కిన్‌లను కూడా అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. నిర్మాణ పనులన్నీ త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కమిషనర్ ఆకాంక్షించారు. అనంతరం స్థానిక 4 వ డివిజన్ మైపాటు గేటు ప్రాంతంలోని సచివాలయాన్ని కమిషనర్ సందర్శించి వివిధ రికార్డులను పరిశీలించారు. సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయి వరకు అందేలా ప్రతి ఒక్క కార్యదర్శి కృషి చేయాలని, ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండాలని కమిషనర్ ఆదేశించారు. ఈ



కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆడపిల్లలను రక్షించండి.. ఆడపిల్లలను చదివించండి

**నెల్లూరు టౌన్, నవంబరు 29, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు ఆడపిల్లలను రక్షిస్తూ వారి భవిష్యత్తుకు చదివించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని డీఎల్ఎస్ఎ జడ్జి ఎం.శ్రీనివాసనాయక్ కోరారు. మంగళవారం నెల్లూరు నగరంలోని మహిళా ప్రాంగణంలో బేటీ బచావో ... బేటీ పడావో.. అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎల్ఎస్ఎ జడ్జి ఎం.శ్రీనివాసనాయక్ మాట్లాడుతూ ఐసీపీయస్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న బాలలకు సంబంధించిన చట్టాలు, బాల్య వివాహ చట్టం, బాలలపై జరిగే లైంగిక వేధింపుల నివారణ చట్టం, బాలల హక్కులు, బేటీ బచావో.. బేటీ పడావో... తదితర అంశాలపై వివరించారు. ఈ సదస్సుకు ఐసీడీయస్



ప్రాజెక్ట్ డైరెక్టర్ సౌజన్య మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో తల్లిదండ్రులు ఆడ, మగ బేధం లేకుండా ఆడపిల్లలను సైతం మగపిల్లలతో సమానంగా చదివించాలని సూచించారు. గర్భస్థ, లింగ నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నట్లు ఉంటే అలాంటి స్కానింగ్ సెంటర్‌ల యొక్క లైసెన్సు తక్షణమే రద్దు చేసి వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. తల్లిదండ్రులు బాలికలపై ప్రత్యేక నిఘా ఉంచి బాలికలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ బాలికలు అత్యాచారాలకు గురి కాకుండా ఎలా రక్షణ పొందాలో వివరించారు. బాలల సంరక్షణ అధికారిణి సి.హెచ్.సమత మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో మహిళా సాధికారత సాధించాలని, మహిళలు మగవారితో సమానంగా విద్య, ఉద్యోగపరంగా సమాన అవకాశాలు కల్పించాలని పేర్కొన్నారు.

బేటీ బచావో.. బేటీ పడావో.. గురించి మాట్లాడుతూ ఆడబిడ్డ జన్మనిస్తే భారం అనుకోకుండా ఆడబిడ్డ ఇంటికి దీపం అవుతుందని కుటుంబంలో ఆడబిడ్డలను మగపిల్లలతో సమానంగా పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీయస్ నెల్లూరు అర్బన్ సీడీపీవో బి.అనురాధ, సర్వీస్ హోం ఉమెన్ వెల్ఫేర్ ఆఫీసర్ కె.మాధవి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, కార్యకర్తలు, ఐసీపీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## లింగసముద్రంలో గడపగడపకుమన ప్రభుత్వం

**కందుకూరు నవంబరు 29 ప్రభాతవార్త:** లింగసముద్రంలో మంగళవారం ఎంపీడీవో కట్టా శ్రీనివాసులు ఆధ్వర్యంలో గడపగడపకుమన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ఎమె ్మల్యే మహీధర్‌రెడ్డి పాల్గొని ప్రభుత్వ సంక్షేమాభివృద్ధికార్యక్రమాలు అమలు తీరుతెన్నులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఎస్సీ,ఎస్టీ,బడుగు బలహీనవర్గాల అభ్యున్నతే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఆయన అన్నారు.ఇందులోబాగంగానే ఆయన అమలు చేస్తున్న నామిటేటెడ్ పోస్టులతోపాటు అన్ని రంగాల్లో అమలు చేస్తున్న రిజర్వేషన్ సదుపాయం అన్నారు. ఆయన అమలు చేస్తున్న పథకాల లబ్ది చేకూరిందా అంటూ ప్రజలనడిగితెలుసుకున్నారు. ఒక్కొక్క కుటుంబానికి సరాసరిన రూ.2లక్షలు అందించినట్లు ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ,ఎంపీటీసీ, సర్పంచ్‌లు, అధికారులు, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇరుశాఖలు సమన్వయంతో మరోసారి పేరు తెచ్చుకోవాలి



**సీతారామపురం నవంబర్ 29 ప్రభాతవార్త:** వైఎస్ఆర్ చేయూత ద్వారా లబ్దిపొందిన వారిని క్షేత్రస్థాయిలో పరిశీలనకు పశసంవర్ధకశాఖ,డిఆర్‌డిఎ శాఖలు సంయుక్తంగా పనిచేయాలని డిఆర్‌డిఎ వెలుగు ఎపిఎం బిడబ్ల్యు సుధాకర్‌రావు తెలిపారు. మంగళవారం స్థానిక స్త్రీశక్తి భవనం నందు పశువైద్యాధికారిణి అనుషాతో కలిసి ఇరుశాఖల సిబ్బంది తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వైఎస్ఆర్ చేయూతకు సంబంధించి పశుసంవర్ధకశాఖ ,వైఎస్ఆర్ కెపి,సిసిలు,ఇఒలు లబ్దిదారుల పరిశీలనకు సమన్యాయంతో వెళ్లాలని అన్నారు.గత సంవత్సరంలో క్షేత్రస్థాయిలో జరిగిన పరిశీలన జిల్లా స్థాయిలో మంచి పేరువచ్చిందని కాబట్టి ఆపేరు మరలా నిలబెట్టుకోవాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వైఎస్ఆర్ చేయూత పథకం ద్వారా 18 వేల 750 రూపాయాలను ఒక్కొక్క లబ్దిదారుడుకు ఇవ్వడం జరుగుతుందని అదే విధంగా పొదుపు సంఘాల ద్వారా స్త్రీనిధి,సిఐఎఫ్ బ్యాంకు లింకేజి ఉన్నతి,అంతర్గత రుణం తీసుకున్నవారిని పరిశీలించడానికి సమన్వయంతో పనిచేయాలని అన్నారు.

## 2 వతేది నుండి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**సీతారామపురం నవంబర్ 29 ప్రభాతవార్త:** క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని మెగా క్రికెట్ ట్రోర్నమెంట్ డిసెంబర్ 2 వ తేది నుండి ప్రారంభం అవుతుందని టోర్నమెంట్ నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతు మంగళవారం , గురువారం సీతారామపురం అరుంధతీయవాడలో ఉన్న ఆర్‌సిఎం చర్చి మైదానంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం అవుతుందని ఆసక్తి గల క్రికెట్ జట్టు సభ్యులు 800 రూపాయాలు ఎంట్రి పీజుతో నిర్వాహకులను సంప్రదించాలని అన్నారు.మొదటి బహుమతిగా 50 వేల రూపాయాలను మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకటరామారావు, రెండో వ బహుమతి 30 వేల రూపాయాలను టిడిపి ఎంఎల్‌సి అభ్యర్ధి కంచర్ల శ్రీకాంత్,మూడో వ బహుమతి 10 వేల రూపాయాలను మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్నుబోయిన చెంచలబాబుయాదవ్‌లు అందిస్తారని అన్నారు.ప్రతి మా ్యచ్‌కి మ్యానాఫ్‌ది మ్యాచ్ ఉంటుందని అన్నారు. డిసెంబర్ 1 వ తేదిలోపు వివరాలు నమెదు చేసుకోవాలని అన్నారు.ఫోన్ నెంబర్ 8500128808కు సంప్రందించాలని కోరారు.

## పొగాకు సాగుని నియంత్రించాలి



**వలేటివారిపాలెం నవంబర్ 29, ప్రభాతవార్త:** పరిమితికి మించి పొగాకు సాగుచేయవద్దని కందుకూరు పొగాకు బోర్డు సూపరింటెండెంటు రాజగోపాల్ అన్నారు. పొగాకు సాగు వాతావరణ పరిస్థితులు మరియు అంతర్జాతీయ మారె ్కట్ పై ఆధారపడిఉంటాయన్నారు.ఒక ఏడాది లాభాలు వచ్చినంతమాత్రానా ప్రతి ఏడాది అదే పరిస్థ్ితి ఉంటుందని భ్రమపడొద్దన్నారు.ఈ నేపద్యంలో పొగాకు రైతులు బోర్డు నిర్దేశించిన పరిమితిలోనే సాగు చేయాలన్నారు. ఆయన మండలంలోని నలదలపూరు, కూనిపాలెం గ్రామాల్లో ఆయన రైతు సదస్సులు ఏర్పాటు చేసి పలు విషయాలు వెల్లడించారు.పరిమితి మించి ఉత్పత్తి చేయడం కంటే నాణ్యతా ప్రమాణాలుతోకూడిన పొగాకును ఉత్పత్తిచేయాలని రాజగోపాల్ రైతులకు విజ్ఞప్తిచేశారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ హర్ష, ఐటీసీ మేనేజర్ సునిల్‌కుమార్, జీపీఐ ప్రతినిధి శ్రీనివాసరావుతోపాటు రైతునాయకులు పొన్నగంటి రామయ్యతోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఎవరి అండతో గెలిచావో గుర్తుంచుకుని మాట్లాడు



**నెల్లూరు నవంబర్ 29, ప్రభాతవార్త-వైద్యం:** సత్తార్ నువ్వు ఎవరి అండ దండలతో కార్పొరేటర్‌గా గెలిచావో దానిని గుర్తుంచుకుని మాట్లాడితే బాగుంటుందని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు సాభిర్‌ఖాన్ అన్నారు. మంగళవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాభిర్ మాట్లాడుతూ సోమవారం జరిగిన స్పందనలో అబ్దుల్‌అజీజ్ ఆత్మహత్య ప్రయత్నం చేసుకుంటున్న మస్తానమ్మను చూసి ఆమెను ఆపి వివరాలు అడిగి తెలుసుకున్నారన్నారు. వాళ్ళ భూమిని కాజేసింది సత్తార్ అని ఆమె అబ్దుల్‌కు చెప్పిందన్నారు. అయితే సత్తార్ భూమిని కాజేశాడని అజీజ్ ఎక్కడా చెప్పలేదన్నారు. ఎప్పుడు నోరు మెదపని సత్తార్ తల్లిపాలు తాగి రొమ్ము గుద్దే తరహాలో మాట్లాడుతున్నాడని సాభిర్ విమర్శించాడు. నువ్వు ఎవరు డబ్బుతో కార్పొరేటర్‌గా గెలిచావో గుర్తుంచుకుని మాట్లాడాలని ఆయన హితవు పలికారు. అనంతరం బాధితురాలు మస్తానమ్మ మాట్లాడుతూ 2019లో ఈ సంఘటన జరిగినప్పుడు సత్తార్ రమణయ్యకు స్థల వివాదం అప్పుచెప్పారన్నారు. మాకు ఐదు లక్షలు ఇస్తామని చెప్పారన్నారు. మాకు వద్దని ఆనాడు తాము ఒప్పుకోలేదని ఆమె చెప్పింది. ఈ విషయమై ఎమ్మెల్యేని కలిసి తమ బాధని చెప్పేందుకు ఆయన కార్యాలయానికి వెళ్ళగా అక్కడ ఎమ్మెల్యే తమ్ముడు గిరిధర్‌రెడ్డి ఆ విషయం గురించి నేను మాట్లాడతానని చెప్పి తనను పంపించేశాడన్నారు. జగనన్న ఇచ్చిన సంక్షేమ పథకాల డబ్బులు వైసీపీ నాయకులు చేస్తున్న అరాచకాలు నుంచి మా స్థలాన్ని కాపాడుకోవడానికే సరిపోతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అజీజ్ వద్దకు ఇప్పటి వరకు వెళ్ళ లేదని ఆత్మహత్య చేసుకుంటున్న విషయం తెలుసుకున్న ఆయనే మా దగ్గర వచ్చి విషయం తెలుసుకున్నారన్నారు. మా స్థలం మాకు దక్కేలా న్యాయం చేయమని, అలాగే మా ఇంటిని పగలకొట్టిన వారిని కఠినంగా శిక్షించాలని ఆమె కన్నీటి పర్యంతంగా వేడుకుంది. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు కనపర్తి.గంగాధర్, చెంచయ్య, అస్లామ్, ఖదీర్, దావూద్, పోలూరు.సుధాకర్, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక అంశాలపై అవగాహన పెంచుకోవాలి



**కోవూరు, నవంబరు 29 ప్రభాతవార్త :** ఇంజనీరింగ్ విద్యార్థులు సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలని ట్రాన్స్‌కో డీఈ మునిరవిచంద్ర అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం మూడవ సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థులకు గెస్ట్ లెక్చరర్ కార్యక్రమంపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులకు రానున్న రోజుల్లో మరింత మెరుగైన ఉద్యోగ అవకాశాలు వస్తాయని, ప్రస్తుతం విద్యుచ్ఛక్తి ఉత్పత్తి , ట్రాన్స్‌కో రంగంలో వస్తున్న అనేక నూతన విషయాలపై వారిలో అవగాహన పెంచుకోవాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె. సందీప్‌కుమార్, కళాశాల ఐఐసీసీ విభాగాధిపతి డాక్టర్ చక్రపాణి, ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ రవికుమార్‌లు పలు సూచనలు చేశారు.

## 150 మంది పేదలకు బిర్యానీ, స్వీట్స్, అరటిపండ్లు వితరణ

**కావలి, నవంబరు 29 ప్రభాతవార్త** కావలి పట్టణ సమీపంలోని బుడమగుంట గిరిజన ప్రాంతంలో 150 మంది పేదలకు బిర్యానీ, స్వీట్స్, అరటిపండ్లు వితరణ చేశారు. కావలి సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో నెల్లూరు నగరానికి చెందిన కె.శ్రీనివాసరావు, ఎన్.సి.లలిత దంపతుల కుమారుడు జైసాయిరామ్ భావన్ జ్ఞాపకార్ధకంగా 150 మందికి బిర్యానీ, స్వీట్స్, అరటిపండ్లు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గంగపట్నం సురేంద్ర, దాతలు శ్రీనివాసరావు, లలిత దంపతులు, కుటుంబ సభ్యులు స్టెల్లా మమతలు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి ఆలయంలో అన్నదానం



**వింజమూరు,నవంబర్29ప్రభాతవార్త:** వింజమూరులోని పోస్టాఫీస్ వీధిలో వెలసియున్న హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో మంగళవారం అయ్యప్పభక్తులకు కొండా కుటుంబ సభ్యులు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్తీకమాసాన్ని పురస్కరించుకొని అయ్యప్ప , గోవింద, దుర్గాదేవి మాలధారణ చేసిన భక్తులకు నిరంతరం పలువురు దాతలు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. 34వరోజు వింజమూరు పట్టణంలోని కొండా వెంకటసుబ్బారావ్, కుమారులు వెంకట సుధీర్, సంగీతలక్ష్మి, వెంకటసుమన్‌బాబు, లక్ష్మీహేమలత, వెంకటశరణ్, వినీత్, వెంకటసత్యహర్షిత్, వెంకటసుబాశ్రాత్నం, డాక్టర్ వెంకటసాయి, వినూత్నలు అన్నదాతలుగా వ్యవహరించారు. ముందుగా ఆలయంలోని శివలింగానికి అభిషేకాలు, అర్చనలు జరిపించారు. అనంతరం సుబ్రహ్మణ్యంస్వామి సష్టిమహోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేకంగా పూలతో పూలంగిసేవ నిర్వహించారు. వినాయకుని అష్టోత్రం, సుబ్రహ్మణ్యస్వామి పూజను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అయ్యప్పస్వామికి కర్పూరహారతినిచ్చారు. ఈకార్యక్రమంలో గురుస్వాములు వసంతరావ్, ప్రసాద్, దేవర, టివిస్వామి, మస్తాన్‌రెడ్డి, మనం హరీష్, వెలుగోటి కృష్ణ, రమేష్, మెట్టుపల్లి మురళి, సాహిత్, మాల్యాద్రి, రామిరెడ్డి, అయపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దాడిచేశారంటూ ఫిర్యాదు

**చేజర్ల,నవంబర్29ప్రభాతవార్త:** చేజర్ల మండలం నాగులవెలటూరుకు చెందిన జంగం దేవేంద్రకుమార్ పై అదే గ్రామానికి చెందిన దౌపాటి రవితేజ దాడిచేసినట్లు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు అందిందని చేజర్ల ఎస్ఐ మరిడినాయుడు పేర్కొన్నారు. బాధితుని ఫిర్యాదుమేరకు వివరాలిలా ఉన్నాయి. నాగుల వెల టూరులోని అరుందతీయవాడలో అయ్యప్పమాలధారణలో ఉన్న జంగం దేవేంద్రకుమార్ వద్దకు రవితేజ వెళ్ళి వేరే వ్యక్తి గురించి వాకబు చేశాడు. అయితే అతను ఎక్కడికో పనికి వెళ్ళాడని దేవేంద్ర కుమార్ సమాధానం చెప్పడంతో ఆగ్రహించిన రవితేజ కూర్చొని సమాధానం చెబుతావా అంటూ దుర్భాషలాడాడని తాను అయ్యప్పదీక్షలో ఉన్నాను తిట్టడం మంచిది కాదని చెప్పడంతో తనపై దాడిచేసి కొట్టాడని బాధితుడు ఫిర్యాదు చేశాడు. ఈమేరకు సంగం సిఐ రవినాయక్ కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ పథకాలు అందరికీ అందాలి



**కోవూరు, నవంబరు 29 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేలా అధికారులు చొరవ తీసుకోవాలని ఎంపీపీ టి. పార్వతి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు నెలలకు ఒకసారి నిర్వహించే ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు హాజరు కావడమే కాకుండా సభ్యులు అడిగిన ప్రశ్నలకు తగు రీతిలో సమాధానం అచ్చేలా చొరవ తీసుకోవాలన్నారు. వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయ సీజన్ ప్రారంభం అయిందని , ఇరిగేషన్ అధికారులు కాలువలు పూడిక తీయించేలా చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. వేగూరు సర్పంచ్ అమరావతి మాట్లాడుతూ సమావేశాలకు సర్పంచ్ అయిన తనకు కనీసం సమాచారం కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తాము అమలు చేస్తున్న పలు విషయాలపై సభకు వివరించారు. ఎంపీడీవో శ్రీహరి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అమలు చేస్తున్న జగనన్న గోరుముద్ద పథకం మరింత పటిష్టంగా అమలు చేసేలా ప్రజాప్రతినిధులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీ సభ్యులు సర్పంచ్‌లు ఉన్నారు.

## సెబ్ కార్యాలయంలో మోటార్ సైకిళ్ల వేలం నేడు

**కోవూరు, నవంబరు 29 ప్రభాతవార్త :** కోవూరులోని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో కార్యాలయంలో బుధవారం ఉదయం 10 గంటలకు సెబ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వివిధ కేసుల్లో సీజ్ అయిన 11 మోటార్ సైకిళ్లు , ఒక ఆటోను బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు సెబ్ ఎస్సై శ్రీధర్ తెలిపారు. మంగళవారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో వివిధ కేసుల్లో సీజ్ చేసిన 11 వివిధ కంపెనీలకు చెందిన మోటార్ సైకిళ్లు , ఒక ఆటోను అధికారుల సర్వేక్షణలో బహిరంగ వేలం నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం వేలంపాటలో పాడుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

## వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి



**కోవూరు, నవంబరు 29 ప్రభాతవార్త :** ఏలూరు జిల్లాలోని వెంగారెడ్డి గూడెంలో డిసెంబర్ 8,9,10 తేదీల్లో నిర్వహించనున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు జె. వెంకమరాజు పిలుపునిచ్చారు. కోవూరులోని సీపీఎం పార్టీ కార్యాలయంలో మంగళవారం మహా సభలకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పుల్లయ్య, నాయకులు పెద్దబ్బయ్య, విజయ్‌కుమార్, శేషయ్య, సుబ్బారావు, ఖాలేషా, జానకిరామ్‌లు ఉన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, నవంబరు 29 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో మార్గశిర మాసంలో వచ్చే స్వస్తి పర్వదినం సందర్భంగా మంగళవారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమాన్ని కన్నులపండువగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, జయప్రకాష్ స్వామిలు ఉన్నారు.

## ఆర్టీసి బస్సు ప్రమాదంలో చికిత్స పొందుతున్న బాలుడు మృతి



**కావలి, నవంబరు 29 ప్రభాతవార్త:** కావలి పట్టణ ఉత్తర శివార్లలో హిందూ స్మశాన వాటిక వద్ద ఆర్టీసి బస్సు ఢీకొన్న సంఘటనలో గాయాలపాలై నెల్లూరు వైద్యశాలలో చికిత్స పొందుతున్న కావలి ఇస్లాంపేటకు చెందిన షేక్ ఉమర్‌బాషా (14) మృతి చెందినట్లు కావలి పట్టణ వన్‌టౌన్ పోలీసులు మంగళవారం తెలిపారు.పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలావున్నాయి. ఈ నెల 27వ తేది స్కూటిపై షేక్ ఉమర్‌బాషా వెళ్తుండగా హిందూ స్మశాన వాటిక వద్ద వేగంగా వస్తున్న ఆర్టీసి బస్సు ఢీకొనిందని తెలిపారు.ఈ సంఘటనలో తీవ్ర గాయాలపాలైన ఉమర్‌బాషాను కావలి ఏరియా వైద్యశాలకు తరలించారని తెలిపారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించారని తెలిపారు. వైద్యం పొందుతూ మృతి చెందాడని పోలీసులు తెలిపారు. నెల్లూరులోని ప్రభుత్వ వైద్యశాలలో పోస్టుమార్టమ్ నిర్వహించి శవాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు. ఆర్టీసి డ్రైవర్‌పై కఠిన చర్యలు గైకొనాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మాజీ సర్పంచ్ వెంకురెడ్డి మృతి



**మనుబోలు, నవంబరు 29 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మనుబోలు మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ బొమ్మిరెడ్డి వెంకురెడ్డి(85) మంగళవారం సాయంత్రం మృతి చెందారు. గత కొద్దిరోజులుగా ఆయన అనారోగ్యం, వృద్దాప్యంతో బాధపడుతూ చనిపోయినట్లు బంధువులు తెలిపారు. వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హరిగోపాల్‌రెడ్డికి వెంకురెడ్డి తండ్రి. మనుబోలు పంచాయతీకి సుమారు నాలుగు దఫాలు సర్పంచ్‌గా పనిచేశారు. మనుబోలు గ్రామానికి రాజకీయ ప్రస్థానంలో వెంకురెడ్డి కాంగ్రెస్ సీనియర్ రాజకీయవేత్త. ఆయన మృతి వార్త తెలుసుకున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి హరిగోపాల్‌రెడ్డితో ఫోన్లో మాట్లాడి విచారం వ్యక్తం చేశారు. అలాగే మండలంలోని వైసిపి నాయకులు, టిడిపి, సిపియం పార్టీ నాయకులు కూడా హరిగోపాల్‌రెడ్డిని పరామర్శించి విచారం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన పార్థివదేహానికి అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## హైవేలో నాకా బంద్



**మనుబోలు, నవంబరు 29 ప్రభాతవార్త:** స్థానిక చెన్నై-కలకత్తా జాతీయ రహదారిపై కాగితాలపూర్ రోడ్డు వద్ద పోలీసులు మంగళవారం ఉదయం నాకా బంద్ చేపట్టారు. తిరుపతిలో తెలుగుదేశం పార్టీ నిర్వహించిన నిరసన కార్యక్రమానికి రాష్ట్రం నుంచి సర్పంచ్‌లు వెళ్తున్నారన్న సమాచారంపై ఎస్పీ విజయరావు ఆదేశాల మేరకు పోలీసులు తనిఖీలు చేపట్టారు. కేవలం కార్లు మాత్రమే తనిఖీలు చేపట్టడం విశేషం. పొదలకూరు సిఐ సంగమేశ్వరరావు, ఎస్ఐ ముత్యాలరావు, వెంకటాచలం ఎస్ఐ నాంచారయ్య, ఎఎస్ఐ నారాయణల ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు.

## ఘనంగా సుబ్రహ్మణ్యస్వామి షష్టి



**ఉలవపాడు, నవంబరు 29, ప్రభాతవార్త** సుబ్రహ్మణ్యం స్వామి షష్టి సందర్భంగా ఉలవపాడు దక్షిణ బైపాస్ వద్ద స్వయంభుగా వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా మహిళలు తలపై కలశాలు ధరించి ప్రధాన వీధుల్లో సుబ్రహ్మణ్యస్వామి ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సుబ్రహ్మణ్యస్వామి ఆలయం నందు ప్రత్యేక పూజా కార్యక్రమాలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం నందు మధ్యాహ్న సమయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## అధికార పార్టీ నేతలు దౌర్జన్యంగా తన ఇంటి స్థలంలో రోడ్డు వేశారు




**కావలి, నవంబరు 29 ప్రభాతవార్త** కొండాపురం మండలం వెలిగండ్లలో అధికార పార్టీకి చెందిన వైసిపి నేత, సర్పంచ్ కుమారుడు బొట్లపాటి రమేష్ తన అధికారంతో దౌర్జన్యంగా అధికారుల చేత తన ఇంటి స్థలం లో రోడ్డు వేసి వేధిస్తున్నారని వెలిగండ్లకు చెందిన దళిత మాజీ సర్పంచ్ కొరివి కోటేశ్వరరావు వాపోయారు. కావలి పట్టణం రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కోటేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. జరిగిన అన్యాయాన్ని వివరించారు. స్థానిక విఆర్వో సిద్దారెడ్డి, పంచాయతీ కార్యదర్శి శీలం మాల్యాద్రిరెడ్డిలను పంపి అధికార పార్టీ నేత వేధిస్తున్నాడన్నారు. పూర్వీకుల నుంచి వస్తున్న రిజిష్టర్ స్థలమైన తన ఇంటి స్థలంలో దౌర్జన్యంగా బాట వేస్తున్నారన్నారు. ఈ అన్యాయంపై అధికారులను ఆశ్రయించినా న్యాయం జరగలేదన్నారు.హైకోర్టులో స్టే తెచ్చానన్నారు. కోర్టు స్టే ఉత్తర్వులను ధిక్కరించి అధికార పార్టీ నేత రమేష్, విఆర్వో. పంచాయతీ కార్యదర్శులను పంపి రోడ్డు వేశారన్నారు. ఇంటి స్థలంలో పెంచుకున్న చెట్లను ధ్వంసం చేశారన్నారు.తాను లేని సమయంలో రోడ్డు వేయవద్దని అడ్డుపడిన తన భార్య పట్ల విఆర్వో దురుసుగా మాట్లాడాడన్నారు. కోర్టు ఆర్డర్ వుందని చెప్పినా ఇలాంటివి ఎన్నో చూశామని పెద్దపెద్ద వాటినే కూల్చేస్తున్నారని వ్యంగ్యంగా మాట్లాడారన్నారు. న్యాయం చేయాలంటూ స్థానిక ఎస్ఐకి ఫిర్యాదు చేసినా స్పందించలేదన్నారు. తాను టిడిపి పార్టీలో వుండటం ఎస్సీ సెల్ జిల్లా నాయకుడుగా కొనసాగుతున్నానన్న కక్షతో తనను వేధిస్తూ ఇంటి స్థలంలో రోడ్డు వేశారన్నారు. ఉన్నతాధికారులు న్యాయం చేయాలని మాజీ సర్పంచ్ కోటేశ్వరరావు కోరుతున్నారు.

## జగన్ పాలనలో అంతా రివర్స్

గుడ్లూరు, నవంబరు 29, ప్రభాతవార్త వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో అంతా రివర్స్ పాలన నడుస్తోందని కందుకూరు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా గుడ్లూరు మండలంలోని దారకానిపాడులో మంగళవారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే దివి శివరాం కూడా కార్యక్రమానికి హాజరయ్యారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఏదో ఉద్ధరిస్తాడని ప్రజలు ఒక్క ఛాన్స్ అని నమ్మి ఓటేస్తే రాష్ట్రాన్ని అప్పులు కుప్పగా మార్చారని విమరి ్శంచారు. ఈ మూడున్నర సంవత్సరాల పాలనలో రాష్ట్ర అభివృద్ధి పాతికేళ్లు వెనక్కి వెళ్లిందన్నారు. రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలు పూర్తిగా తగ్గిపోయాయని అన్నారు. బతుకు దెరువు కోసం పక్క రాష్ట్రలకు వలసలు పోతున్నారని అన్నారు. కేవలం అరకొర సంక్షేమ కార్యక్రమాల వల్ల అభివృద్ధి జరగదని, ఆ విషయాన్ని విస్మరించి జగన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడిని దూరం చేసుకున్నందుకు ప్రజలు బాధపడుతున్నారని, ఈ సారి ఎప్పుడు ఎన్నికలు జరిగిన ఆయనను తిరిగి ముఖ్య మంత్రిగా చేసుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని నాగేశ్వరరావు అన్నారు. ఏ గడపకు వెళ్లినా సమస్యలే కనిపిస్తున్నాయని అన్నారు. కానీ వైసీపీ నేతలు మాత్రం తామేదో అభివృద్ధి చేశామంటూ గొప్పలు చెప్పుకో వడం సరికాదన్నారు. ప్రధానంగా పచంయాతీల ఖాతాల్లో నుంచి ప్రభుత్వం నిధులు లాగేసుకోవడంతో గ్రామాల్లో ఒక్క పని కూడా జరగడం లేదన్నారు. చివరకు వైసీపీ సర్పంచ్‌లు కూడా వైసీపీ పాలనను చీదరించుకుంటున్నారని చెప్పారు. టీడీపీ కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా కృషి చేసి వచ్చే ఎన్నికల్లో కందుకూరులో పార్టీ జెండా ఎగిరేలా కృషి చేయాలని నాగేశ్వరరావు అన్నారు. దివి శివరాం మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి లాంటి వ్యక్తిని ఇంతక ముందు ఎప్పుడు చూడలేదని ప్రతిపక్షాలను బెదిరించి కేసులు పెట్టడమే కాకుండా కనీసం అన్యాయాలపై ప్రశ్నించే అవకాశం కూడా ఇవ్వడం లేదన్నారు. ప్రకృతి వనరులు కూడా దోచుకుంటున్నారని అన్నారు. నియోజకవర్గ పరిశీలకురాలు కుసుమకుమారి మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందన్నారు. జగన్ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని, దాన్ని ఓటు బ్యాంకుగా మలుచుకునేందు పార్టీ కార్యకర్తలు శ్రమించాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కాకుమాని కోటేశ్వరరావు, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు దివి సౌభ్యాగ, స్థానిక నాయకులు సోమినేని మాధరావు, బెజవాడ వెంకటేశ్వర్లు, సోమినేని సుధాకర్, జానకి రామ్, అల్లం మస్తాన్, బెజవాడ శ్రీకాంత్, దగ్గు ్గమాటి మహేంద్ర, జాన్, కుర్రా కృష్ణ, కాకు రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## దోమలు వృద్ది చెందకుండా చర్యలు



**బిట్రగుంట, నవంబరు 29 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీలోని 1,2 సచివాలయాల పరిధిలోని సచివాలయ కార్యదర్శులు,పంచాయతీ కార్యదర్శులు, వాలంటీర్లు, ఎఎన్‌యంలు దోమలు వృద్ది చెందకుడా మురికినీటి కాలువలలో ఆయిల్‌బాల్స్ వున్న మూటల్ని వదలడం జరిగిందని పంచాయతీ కార్యదర్శి ఎస్.కె.మహబూబ్‌బాషా తెలిపారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్‌గండూరు మంజుల ఆధ్వర్యంలో నిర్వహించగా వార్డు సభ్యులు, వైసిపి నేత గండూరు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై వీధి నాటకాల ద్వారా అవగాహన



**కావలి రూరల్, నవంబరు 29 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ జి.ఎస్.నవీన్‌కుమార్ ఆదేశాల మేరకు సార్డ్స్ సంస్థ మంగళవారం కావలి పట్టణంలో హెచ్‌ఐవి ఎయిడ్స్‌పై వీధి నాటక రూపంలో అవగాహన కల్పించారు. హెచ్‌ఐవి నాలుగు మార్గాల ద్వారా వస్తుందని, అది వచ్చినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, హెచ్‌ఐవి వున్న గర్భిణీ స్త్రీల నుండి పుట్టబోయే బిడ్డకు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేశారు. యువతకు హెచ్‌ఐవిపై అవగాహన లేకపోవడం వల్ల సామాజిక మాధ్యమాలు, చెడు సావాసాలు కారణంగా హెచ్‌ఐవికి ఏ విధంగా గురవుతున్నారో వీధి నాటకం ద్వారా కళ్లకు కట్టినట్లు ప్రజలకు చూపించారు. 1077 టోల్‌ఫ్రీకి కాల్ చేసి హెచ్‌ఐవిపై సందేహాలు నివృత్తి చేసుకోవచ్చునని బాబురావు కళాబృందం తెలియజేసింది. సార్డ్స్ ప్రాజెక్టు మేనేజర్ జె బెనోమి, శివకుమార్, మానస, హేమలత, ప్రశాంతి, కవిత,పద్మజ, రత్న, శ్రీలక్ష్మి, శ్రీలేఖలు పాల్గొన్నారు. ఐసిటిసి సెంటర్ నుండి రవీంద్రబాబు, ప్రసాద్, రజని, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## పోలీస్ నియామకాలలో వాలంటీర్లకు అవకాశం కల్పించండి

**బిట్రగుంట, నవంబరు 29 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన సివిల్ పోలీస్, ఎక్సైజ్ పోస్టుల భర్తీలో గ్రామ, వార్డు సచివాలయాల వాలంటీర్లకు రిజర్వేషన్ కల్పించాలని జిల్లా వాలంటీర్ల అసోసియేషన్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. వాలంటీర్లలో ఎస్ఐ, కానిస్టేబుళ్ళకు చాలా మంది అర్హత కల్గి వున్నారని గత మూడు సంవత్సరాలుగా వీటిని భర్తీ చేయకపోవడంతో వాలంటీర్లుగా కొనసాగుతూ వయోపరిమితి దాటి పోయిందని అటువంటి వారిని కూడా వయోపరిమితి సడలించి నియామకాలలో రిజర్వేషన్లు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వార్డు వాలంటీర్లలో అధిక శాతం ఎస్సీ,ఎస్టీ, బిసి వర్గాల వారే ఎక్కువగా వున్నందున ముఖ్యమంత్రి ఈ విషయంపై సానుకూలంగా స్పందించాలని వారు కోరుతున్నారు.

## శిలాఫలకాలకే పరిమితమైన మినీ స్టేడియం



**కావలి, నవంబరు 29 ప్రభాతవార్త** కావలి పట్టణ విట్స్ కాలేజి సమీపంలో వున్న స్థలంలో మినీ స్టేడియం నిర్మాణం శిలాఫలకాలకే పరిమితమైందని జనసేన పార్టీ నాయకుడు, చిరంజీవి యువత అధ్యక్షుడు యం.వి.సిద్దు తెలిపారు. కావలి మినీ స్టేడియం స్థలంలో జనసేన సిద్దు నాయకత్వంలో మంగళవారం నిరసన నినాదాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో యం.వి.సిద్దు మాట్లాడారు. క్రీడాకారులు ఎక్కువగా వున్న కావలి ప్రాంతంలో మినీ స్టేడియం నిర్మాణం చేపట్టలేదన్నారు. పోటీలు పడి వేసిన శిలాఫలకాలు వెక్కిరిస్తున్నాయన్నారు. అభివృద్ధికి ఆమడదూరంలో కావలి నియోజకవర్గం వుందన్నారు. మాజీ ఎమ్మెల్యేలు వంటేరు వేణుగోపాల్‌రెడ్డి, బీద మస్తాన్‌రావులు వేసిన శిలాఫలకాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా వున్నాయన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లు కావస్తున్నా కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాత్రం స్టేడియం నిర్మాణాన్ని పట్టించుకోకుండా పక్కన వేయడం దారుణమన్నారు. కావలి అభివృద్ధి మండలి పేరుతో హడావుడిగా కమిటీ వేశారో తప్ప ఫలితం శూన్యమన్నారు. కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి యుద్ధప్రాతిపదికన మినీ స్టేడియంను నిర్మించి క్రీడాకారుల ప్రశంసలు పొందాలన్నారు. కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథం వైపు పరుగులు తీయిస్తే ఈ ఎమ్మెల్యేకు మంచిపేరు వస్తుందన్నారు. తద్వారా హ్యాట్రిక్ ఎమ్మెల్యే అవుతారన్నారు. కావలి పట్టణం, నియోజకవర్గంలో జరుగుతున్న పరిస్థితులు కావలి ప్రజలు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాపు,బలిజ సంఘం కావలి నియోజకవర్గ అధ్యక్షులు, జనసేన జిల్లా కార్యదర్శి తోట శేషయ్య, జనసేన కావలి రూరల్ అధ్యక్షులు తిరుపతిస్వామి, మనోజ్, తోట సాయి, అళహరి, ఫణి, కార్తీక్, శ్రీహరి, ప్రమోద్, జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## భయాందోళనకు గురి చేస్తున్న విద్యుత్ లైన్లు



**ఉదయగిరి నవంబర్ 29 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని గండిపాళెం గ్రామంలోని ఎస్‌టికాలనీలో విద్యుత్ తీగలు కిందకు వేలాడుతు విరిగిపోయే స్దితిలో స్తంభాలు ఉండడం వల్ల ప్రమాదం ఎ క్షణమైనా జరగవచ్చునని స్దానిక ప్రజలు భయాందోళనకు గురౌ తున్నారు.సుమారు 40 సంవత్సరాల క్రితం వేసిన స్తంబాలు,పూర్తిగా శిదిలావస్దకు చెరుకోగా సంవత్సరం పాటు అధికారుల చుట్టు తిరిగితే కొన్ని కొత్త స్తంభాలు తెచ్చి శిదిలావస్థలో ఉన్న స్తంభాల పక్కన నిలబెట్టి వెళ్లిపోయారని ఇంతవరకు ఏ విద్యుత్ శాఖ అధికారి కూడా వచ్చి కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలు సరిచేయడం కాని,చెడి పోయిన స్తంభాలు తీసివేయడం కాని జరగలేదని అన్నారు. వర్షా కాలంలో వీచే ఈదురు గాలులకు శిధిలావస్తులో ఉన్న స్తంభాలు ఎక్కడ విరిగి మీద పడుతాయెనని దాని వల్లవిద్యుత్ షాకు తగిలి ప్రమాదం జరుగుతుందేమోనని స్దానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్ప టికైనీ విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులు స్పందించి కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలు సరిచేసి పాత స్దం బాల స్దానంలో కొత్త స్తంభాలు ఏర్పాటు చేసి భవిష్యత్తులో ఎలాంటి ప్రమాదం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రజాలు కోరారు.

## ఘనంగా సుబ్బరాయుడుస్వామి షష్టిమహోత్సవం



**వరికుంటపాడు, నవంబర్29,ప్రభాతవార్త:** మండ లంలోని పామూరుపల్లి గ్రామంలో వెలసియున్న శ్రీసుబ్బరాయుడుస్వామి ఆలయంలో మంగళవారం సష్టిమహోత్సవవేడుకలను వేదమంత్రోత్చ రణ లమధ్య వైభవంగానిర్వహించారు. ఈసందర్భంగా గణపతిపూజ,108లీటర్ల పాలతో పంచామృతఅ భిషేకం, పుణ్యాహవచనంనవగ్రహ మండపారా ధన,హోమాలు,స్వామివారి మూలమంత్రహోమం,రుద్రహోమం,పుష్పయాగం,గణపతిహో మం,పూర్ణాహుతి వంటి ప్రత్యేక పూజలు భక్తజన సంద్రంతో నిర్వహించారు.వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు.భక్తు గోత్రనామాలతో అర్చకులు పూజలు నిర్వహించి తీర్దప్ర సాదాలను పంచిపెట్టారు.మద్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.రాత్రివేళ స్వామివారి గ్రామోత్సవం కన్నులపండుగగా జరిగింది.

## కలిగిరి మండల సర్వసభ్య సమావేశం 1న

**కలిగిరి, నవంబర్29, ప్రభాతవార్త;** కలిగిరి మండల సర్వసభ్య సమావేశం డిసెంబర్ 01న నిర్వహించడం జరుగుతుందని కలిగిరి మండల అభివృద్ధి అధికారికళాదర్‌రావు ఒప్రకటనలో తెలిపారు.1వ తేదీ గురువారం11గంటలకు జరిగే ఈ సమావేశంలో మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష,సీజనల్ వ్యాదులపైసమీక్ష,వ్యవసాయంపంచాయితీరాజ్‌శాఖలు,ఇందిరాక్రాంది, యన్నార్‌ఇజియస్‌లపై సమీక్ష తదితర అంశాలు ఉంటాయన్నారు. ఈకార్యక్రమానికి అన్నిశాఖల అధికారులు, ప్రజాప్రతినిదులు తప్పక హాజరుకావాలన్నారు.

## శాసన మండలి ఓటరునమోదును సద్వినియోగ పరచుకోండి



**కలిగిరి, నవంబర్29, ప్రభాతవార్త;**శాసనమండలి ఎన్నికలకు ఓటరు నమోదు కార్యక్రమం డిసెంబర్ 9వరకు ప్రభుత్వం పొడిగించినందున ఈఅవకాశాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బిజెపిరాష్ట్రకౌన్సిల్ సభ్యులు నందనవనం ప్రభాకర్‌రావు తెలిపారు.2023వసంవత్సరం జరగబోవు శాసనమండలి ఎన్నికలకు ఓటర్ల నమోదు కార్యక్రమం నవంబర్23ననుడి డిసెంబర్9 వరకూ ప్రభుత్వం పొడిగించిందన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన ఓటర్లందరూ వినియోగించుకోవాలన్నారు.కలిగిరిలోని ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ డిగ్రీ పూర్తిచేసిన ప్రతిఒక్క యువతీ యువకులు యంఎల్‌సి ఓటరుగా తమపేరు నమోదు చేసుకోవాలనా నందనవనం పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చానాయకులు హనుమారెడ్డి,మండల మాజీ అధ్యక్షులు దొడ్ల రోశయ్య,నరేష్,కిషోర్,సతీష్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి ప్రణాళికపై వీడియో కాన్ఫరెన్స్



**సైదాపురం, నవంబరు 29, ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై స్థానిక తహసీల్దారు కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర పంచాయతీ శాఖ కమిషనర్ ఆధ్వర్యంలో రాష్ట్రమంతటా జరిగిన వీడియో కాన్ఫిరెన్స్‌లో మండలంలోని 16 శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి అవసరమయ్యే ప్రణాళిక తయారుపై వీడియో కాన్ఫిరెన్స్ జరిగిందని తెలిపారు. ఈ అభివృద్ధి ప్రణాళికపై నెల్లూరు నందు నలుగురు మండల అధికారులకు రెండు రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరిగిందని, వారి ద్వారా మండలంలోని సర్పంచులకు, ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులకు డిసెంబరు 3 నుంచి 5వ తేదీ వరకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫిరెన్స్‌లో పీఆర్‌ఏఈఈ దయాళ్, ఈవోపీఆర్‌డీ శశీంద్రాణి, ఏపీఎం రాధమ్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు



**సైదాపురం, నవంబరు 29, ప్రభాతవార్త:** మండలంలోని మైనింగ్ యాజమాన్యాలు ప్రభుత్వ నియమ నిబంధనలు అతిక్రమిస్తే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహసీల్దారు పి.కృష్ణ హెచ్చరించారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని దాదాపు 60 మైనింగ్‌లలో ఎక్కువగా అధిక లోడుతో టిప్పర్ల ద్వారా ఖనిజాన్ని రోడ్డు మార్గంలో తరలించడం ద్వారా మండల ప్రజలు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి తెలియజేసి మైనింగ్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని తెలపడం జరిగిందన్నారు. ప్రధానంగా సైదాపురం –దేగపూడి రహదారిపై అధిక సంఖ్యలో టిప్పర్లు ఖనిజాన్ని తీసుకెళ్లడంతో దుమ్ము ఎక్కువై కాలుష్యం పెరుగుతుందని, దీంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతూ అనారోగ్యాలకు గురవుతున్నారని ఎక్కువ ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఈ ఫిర్యాదులకు అనుగుణంగా మండలంలోని మైనింగ్ యాజమాన్యం ప్రభుత్వం అనుమతించిన నిబంధనల ప్రకారమే లారీలలో ఖనిజాన్ని తరలించాలని, లేని పక్షంలో లారీలను సీజ్ చేసి శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహసీల్దారు తెలిపారు. అదేవిధంగా ఎవరైనా ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రభుత్వ భూముల్లో అక్రమ మైనింగ్ నిర్వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అదేవిధంగా మైనింగ్ యాజమాన్యాలు నిబంధనలు అతిక్రమిస్తే వారి మైనింగ్ పర్మిషన్ రద్దు చేయమని ఉన్నతాధికారులు ఆదేశించడం జరిగిందని తెలిపారు. నేటి నుంచి గ్రామ రెవెన్యూ అధికారులను బృందాలుగా ఏర్పాటు చేసి అధిక లోడుతో వచ్చే వాహనాలను పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహసీల్దారు తెలిపారు.

## చెరువులకు అధికారుల వేలంపాటలు




**సైదాపురం, నవంబరు 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని దేవర వేమూరు, మలిచేడు గ్రామంలోని చెరువులో చేపలు పెంచి పట్టేందుకు ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి జిలానీ బేగ్ మంగళవారం స్థానిక సచివాలయంలో వేలంపాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం 1432 పసలిలో స్థానిక గ్రామ ప్రజా సమక్షంలో వేలంపాటలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. 111 ఎకరాలు కలిగిన దేవరవేమూరు చెరువును కలిచేడు ప్రభాకర్‌రెడ్డి రూ.58 వేలకు పాడగా,98 ఎకరాలు కలిగిన మలిచేడు చెరువును రూ. 60500 కు ఇరువూరి వెంకటరత్నం వేలంపాట పాడి చెరువును దక్కించుకోవడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరవేమూరు గ్రామ సర్పంచు, స్థానిక నాయకుడు రాధాకృష్ణారెడ్డి, వేలంపాటదారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయం వద్ద అఖిలపక్ష నేతల నిరసన



**బుచ్చిరెడ్డిపాళెం నవంబర్ 29 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ కార్యాలయం వద్ద అఖిలపక్షం నాయకులు ఆందోళనకు దిగారు.ఈ సందర్భంగా అఖిల పక్ష నేతలు మాట్లాడుతు నగరపాలక పంచాయితీలో వైసిపి నాయకులు అంతామాఇష్టం అనేరీతిలో వ్యవహారిస్తున్నారని వారు ఆరోపించారు. చెన్నూరురోడ్డు లో ఆక్రమ ణల తొలగింపు విషయంలో అన్యాయం జరిగిందంటు వారు ఆరోపించారు.కోర్టుకు వెళితే వారిపైన కక్ష పూర్తిగా వ్యవహారించారని అన్నారు. ఏళ్ల తరబడి కట్టుకున్న ఇండ్లను ఇష్టాను సారంగా కూల్చి వేశారని అన్నారు. ఇంత జరుగుతున్న కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడి పట్టించుకోకపోవడం దారుణమని వారు ఖండించారు. జనాభాప్రతిపదికన మూడు అడుగులు ఉండాల్సిన కాలువను 2 అడుగులు నిర్మించారని ఆరోపించారు. ధనకులకైతే ఒక న్యాయం సాధరణ ప్రజలకైతే మరోక న్యాయం అని వారు విమర్శించారు. అనంతరం కమీషనర్‌కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి,మండలపార్టీ అధ్యక్షులు ఎం.వి శేషయ్య, కౌన్సిలర్ తాళ్ల వైష్ణవి,వింజం రామానాయుడు, దుగ్గిశెట్టి హరినాద్,వల్లూరు శ్రీనివాసులు,మైనార్టీనాయకులు చోటు,షేక్‌జాఫర్‌భాషా, షబ్బీర్,అక్తర్, దశరద్, మాల్యాద్రి,మహిళా నాయకురాలు మంజుల, సిపిఎం నాయకులు చల్లకొలును మల్లికార్జున, బిజెపి నాయకులు ముల్లంగి వెంకటేశ్వర్లు,జనసేన నాయకులు ప్రసాద్, తదితరులు పాల్గోన్నారు.

## మర్రిపాడులో ఫీవర్ సర్వే



**మర్రిపాడు, నవంబర్29ప్రభాతవార్త:** మండలంలోని స్థానిక ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ సి.హెచ్ .కల్పన ఆదేశాల మేరకు మంగళవారం ఫీవర్ సర్వే నిర్వహించారు. ఆరోగ్య విస్తరణాధికారి జావిద్ ఆధ్వర్యంలో మండలంలోని పడమటి నాయుడుపల్లిలో ఇంటింటికి వెళ్ళి ఫీవర్స్ సర్వే నిర్వహిం చారు. జావీద్, ఆరోగ్య సిబ్బంది డ్రైడే-ఫ్రైడే గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.వైద్యసిబ్బంది నాగిరెడ్డి, అంకిరెడ్డి, భాగ్యలక్ష్మి, రమాదేవి పాల్గొన్నారు.

## చుంచులూరులో ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ



**మర్రిపాడు, నవంబర్29ప్రభాతవార్త:**మర్రిపాడు మండలం చుంచులూరులో అయ్యప్పస్వాములు మహా పడిపూజ కార్యక్రమాన్ని మంగళవారం అంగరంగవైభవంగా నిర్వహించారు. వందలాదిగా తరలివచ్చిన మాలదారుల సమక్షంలో అయ్యప్ప స్వామికి సకల పూజాకార్యక్రమాలు, అభిషేకాలు నిర్వహజంచారు. స్వామియే శరణం అయ్యప్ప నామస్మరణతో గ్రామం పులకించింది. అరటిబోదెలతో , పండ్లతో వివిధరకాల పూలతో, దీపాలంకరణతో అయ్యప్పస్వామి వారి పూజా మండపాన్ని దేదీప్యమానంగా అలంకరించారు. కన్నుల పండుగగా కనీ వినీ ఎరుగని రీతిలో నిర్వహించారు. అయ్యప్పస్వామి పూజతో గ్రామం ఆధ్యాత్మికతను సంతరించుకోగా స్వాములు చేసిన భజనలు, భక్తిపాటలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో అయ్యప్పస్వాములకు , గ్రామస్తులకు అన్నప్రసా దాలను ఏర్పాటు చేశారు. మండపాన్ని ఎంతో కళాత్మకంగా తీర్చిదిద్దిన లైటింగ్ డెకరేషన్ తంగేడుపల్లి శ్రీనును పలువు రుప్ర శంసించారు. ఈకార్యక్రమంలో మాలదారులు యలగాల వెంకటేశ్వర్లు, తోకా రమణయ్య, కోటవిజ య్భాస్కర్‌రెడ్డి, యలగాల చిట్టి, తంగేడుపల్లి శ్రీనివాసులు, యలగాల మాలకొండయ్య, బాసిరెడ్డి శివారెడ్డి, దువ్వూరు నితీష్, మహేష్, సురభిబోయిన సుమన్, నాగరాజు, పూసపాటి బద్రి తదితరుల ఆధ్వర్యంలో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు.

## లైబ్రరీకి పుస్తకాలు బహుకరణ



**నెల్లూరు టౌన్, నవంబరు 29, ప్రభాతవార్త:** శ్రీరామరాజు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మంగళవారం నెల్లూరు నగరం, సండే మార్కెట్ సమీపంలోని దొడ్ల పద్మావతి శాఖ గ్రంథాలయానికి వివిధ రకాల పుస్తకాలను బహుకరించారు. ఈ సందర్భంగా గౌతమ బుద్ధుడు వాకర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు అరవ రాయప్ప మాట్లాడుతూ ఒక పాత చొక్కా అయినా తొడుక్కున్నా పరవాలేదు కానీ కొత్త పుస్తకం మాత్రం కొనుక్కోవాలి. ఒకే చోట వందలాది విషయాలపై వేలాది పుస్తకాలు కొలువు తీరి ఉండడం, విజ్ఞాన తృష్ణ గల వారికి అది ఒక పవిత్రమైన స్థామని తెలిపారు. పినాకిని యూత్ వెల్‌ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్‌రాజు మాట్లాడుతూ గ్రంథాలయాలు నాగరిక సమాజానికి గుర్తులు. ప్రపంచంలో గొప్ప గొప్ప వాళ్లందరూ పుస్తకాలు చదివి జ్ఞానాన్ని సంపాదించి వారి వారి రంగాల్లో రాణించి చరిత్రలో మిగిలి పోయారని వివరించారు.అనంతరం గ్రంథాలయానికి వివిధ రకాల 80పుస్తకాలు అందజేశారు. గ్రంథాలయ ఉద్యోగి పి.మంజుల, బి.సరళ, నెల్లూరు జిల్లా క్లాత్ మర్చంట్ అసోసియేషన్ ట్రెజరర్ పెసల ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## షుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు వీఆర్ఎస్ సౌకర్యం కల్పించండి



**నెల్లూరు టౌన్, నవంబరు 29, ప్రభాతవార్త:** కోవూరు షుగర్ ఫ్యాక్టరీ నందు కాంట్రాక్టు ఉద్యోగులుగా పని చేస్తున్న వారందరికీ ప్రభుత్వం వీఆర్ఎస్ సౌకర్యం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ కో ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్ కన్సల్డేట్ అండ్ ఎన్ఎంఆర్ ఎంప్లాయిస్ యూనియన్ నెల్లూరు జిల్లా శాఖ డిమాండ్ చేసింది. స్థానిక ప్రెంక్లబ్ నందు మంగళవారం విలేకరల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లూరు జిల్లా కోవూరు షుగర్ ఫ్యాక్టరీ నందు కాంట్రాక్టు ఉద్యోగులుగా 1988 నుంచి గత 40 సంవత్సరాలుగా పని చేస్తున్నామని తెలిపారు. అయితే ప్రభుత్వం 2022 మార్చి 16న చక్కెర కర్మాగారాల నందు పని చేస్తున్న పర్మినెంట్ మరియు సీజనల్ పర్మినెంట్ ఉద్యోగులకు మాత్రమే వీఆర్ఎస్ తీసుకునే సదుపాయాన్ని కల్పించేందుకు సర్క్యులర్ పంపిందన్నారు. అయితే రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1500 మంది పైచిలుకు 9 షుగర్ ఫ్యాక్టరీలలో పని చేస్తున్నారని, ఈ విషయాన్ని ప్రభుత్వం గమనించాల్సి ఉందన్నారు. పర్మినెంట్ సీజనల్ పర్మినెంట్ ఉద్యోగులకు ప్రభుత్వం ఇస్తున్న వీఆర్ఎస్ సదుపాయాన్ని కాంట్రాక్టు ఉద్యోగులకు కూడా కల్పించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కోవూరు షుగర్ ఫ్యాక్టరీ కాంట్రాక్టు ఉద్యోగులు ఎస్.దీన్ ఇస్లాం, టి.రంగయ్య, జయకుమార్‌రెడ్డి, కృష్ణారెడ్డి, షేక్ రెహమా, సుగుణమ్మ, డి.పెంచల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి



**నెల్లూరు టౌన్, నవంబరు 29, ప్రభాత వార్త:** హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధుల పట్ల ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కళాజాత బృందాలు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ సహకారంతో చైతన్య జ్యోతి వెల్‌ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం నెల్లూరు నగరంలోని దర్గామిట్ట ప్రాంతంలో హెచ్ఐవి ,ఎయిడ్స్ వ్యాధులపై కళాజా తచే ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహిం చా రు. భార్యే ముద్దు పరాయి స్త్రీ వద్దు, అక్రమ లైంగిక సంబంధాలకు దూరంగా ఉండాలి, తదితర అంశాలలో కళాజాత బృందాలు ప్రజలకు అర్థమయ్యేలా తమ కళలచే వివరించారు. ఈ సందర్భంగా చైతన్యజ్యోతి వెల్‌ఫేర్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఐ.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా యువతను అప్రమత్తం చేసేందుకు తమ వంతు బాధ్యతగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఇలాంటి అవగాహన సదస్సులు ఎంతగానో ఉపయోగపడుతాయని ఆయన పేర్కొన్నారు.నెల్లూరు డిప్యూటీ తహసీల్దారు నజీర్ గోపి, రెవెన్యూ సిబ్బంది, నెల్లూరు జిల్లా హిజ్రా సంఘం అధ్యక్షురాలు ఆర్.అలేఖ్య, ప్రాజెక్ట్ మేనేజర్ నవీన్‌కుమార్, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## కావలి తెదేపా సదస్సులో ఇంటూరి




**కందుకూరునవంబర్ 29, ప్రభాతవార్త** కావలి పట్టణంలో మంగళవారం తెదేపా నిర్వహిస్తున్న కావలి, కందుకూరు, ఉదయగిరి అవగాహనసదస్సుకు కందుకూరు తెదేపా ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డిచంద్రమోహన్‌రెడ్డి, జాతీయ కార్యదర్శి బీదరవిచంద్ర, కావలి ఇన్‌చార్జి మాలెపాటి సుబ్బనాయుడు, ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే విజయరామిరెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్లతో సమీక్షా సమావేశం



**బుచ్చి నవంబర్ 29 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ కార్యాలయంలో ఆర్.డి.ఎమ్.ఏ ( రీజనల్ డైరక్టర్ ఆఫ్ మున్సి ఫల్ అడ్మినిస్ట్రేషన్ జి శ్రీనివాసరావు పట్టణా ప్రణాళిక, పట్టణ స్దానిక సంస్దల విభాగం,జిల్లా పరిపాలన ప్రతినిదులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన పట్ట ణాల నుండి ఉత్పత్తి అయ్యే వ్యర్దాలను ప్రాసెస్ చేయడానికి గల పద్దతులు,వేస్ట్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మా ణం, పట్టణ మౌళిక సదుపాయాలు పైచర్చించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు నగరా ల్లో,పట్ట ణాలలో నానాటికి పెరుగుతున్న జనాభా,దాని విస్తరణలో వ్యవర్దాల ఉత్పత్తి అనేక రెట్లు పెరిగిందని అన్నా రు. ప్రత్యేక వ్యర్దాల ప్రాసెసింగ్ప్లాంట్ అవసరం ఉందని అనా న్నరు.ప్లాంట్లో తడిచెత్త,పొడిచెత్త ప్రొసెసింగ్ చేసి గుంటూరులోని ఎనర్జీప్లాంట్కు పంపాలన్నారు. అంతేకాక వేస్టు ట్రీట్మెంట్ అదునాతన యంత్రాలపై వివరణాత్మక ప్రదర్శనను సమర్పించారు. అనంతరం మౌళిక సదుపాయాల కల్పన గురించి మాట్లాడుతు త్రా గునీరు, మరుగుదొడ్లు, రోడ్లు,వీధిదీపాలు, నిర్వహణ వంటి పలు విషయాలపై దృష్టి సారించాలని సూ చించారు. అలాగే స్దానిక సంస్దల అభివృద్దికి ఆదాయ వనరులైన పన్నులను ఇంటిపన్ను, నీటిపన్ను, నగర పంచాయితీ వారి వివిధ పన్నులను సకాలంలో చెల్లించి నగర పంచాయితీ అభివృద్దికి సహకరించేందుకు ప్రజలల్లో చైతన్యం తీసుకొని రావాలని కోరారు. వివిధ మున్సి ఫాల్టీల కమీషనర్లు పాల్గోన్నారు.

## సమస్యల సాధనకు గడగడపకు మన ప్రభుత్వం



**ఉదయగిరి నవంబర్ 29 ప్రభాతవార్త** ఉదయగిరి మండలం దాసరిపల్లి గ్రామంలోని పలు ప్రాంతాలలో మంగళవారం ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార య్రకమాన్ని నిర్వ హిం చారు.ఈకార్యక్రమంలో గడగడపకు తిరుగుతు గ్రామాలలోని ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అందిస్తున్న సంక్షేమఫలాలు అందుతున్నాయా లేదా అని ఆరాతీశారు. గ్రామంలోని స్దానిక ప్రజలు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొని రాగా ఆ సమ్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈకార్యక్రమంలో నియోజకవర్గ ప్రచార కార్యదర్శి శాంతకుమారి, మండల కన్వీనర్ అక్కి బాస్కర్రెడ్డి,పార్టీనాయకులు,కార్యకర్తలు,అన్ని శాఖ ల అధికారులు,స్దానిక ప్రజలు పెద్దఎత్తున పాల్గోన్నారు.

## గ్రంధిని పరామర్శించిన మాజీ మంత్రి సోమిరెడ్డి



**కావలి, నవంబరు 29 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ కావలి పట్టణ అధ్యక్షులు, మాజీ ఎయంసి, మున్సి పల్ ఛైర్మన్ గ్రంధి యానాదిశెట్టిని మాజీ మంత్రి, టిడిపి పొలిట్బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమో హన్రెడ్డి పరామర్శించారు. కావలి పట్టణంలోని గ్రంధి నివాసానికి మంగళవారం సోమిరెడ్డి, టిడిపి కావలి నియోజకవర్గ ఇన్చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడులు వెళ్లి ఆయనను పరామర్శించి ముచ్చటించారు. ఇటీ వల గ్రంధి ఆరోగ్యం బాగాలేక ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సోమిరెడ్డి ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. గ్రంధితో వున్న పాత పరిచయాల్ని గుర్తు చేసుకున్నారు. వీరితో పాటు మాజీ మున్సి పల్ ఛైర్పర్సన్ పోతుగంటి అలేఖ్య, టిడిపి నేతలు తటవర్తి వాసు, శానం హరి, పోతుగంటి శ్రీకాంత్, జంపాని ప్రసాద్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్ భూతాన్ని తరిమికొట్టాలి



**వెంకటాచలం నవంబర్ 29 ప్రభాతవార్త** యాంటీ ర్యాగింగ్కు బయపడకుండా విద్యార్దులు ఎదుర్కోనప్పుడే ర్యాగింగ్ భూతాన్ని తరిమి కోట్టవచ్చునన్ని సిఐ గంగాదర్ విద్యార్దులకు సూ చించారు.మండల పరిదిలోని కసుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యాంటీ ర్యాగింగ్,బాలల హక్కులు వాటి పరి రక్షణకు తీసుకోవలసిన విషయాలుపై విద్యార్దులకు అవగాహన కల్పించారు.ర్యాగింగ్ వలన విద్యార్దులు చదువులు మాని వేసి విద్యకు దూరం అవుతున్నారన్నారు.ఎవరికి బయపడకుండా ప్రతి గ్రామానికి మహిళ పోలీసును నియమించిందని,ఎవ్వరైనా ర్యాగింగ్ చేస్తే వెంటనే సమీపంలోని పోలీసులకు సమాచరం ఇవ్వాలన్నారు.దిశయాప్ ద్వారా ప్రమాద సమయంలో తమను కాపాడుకునేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు.విద్యార్దులకు పలు విషయా లుపైఅవగాహన కల్పించారు.ఈకార్యక్రములో ప్రదానోపాద్యాయలు,ఉపాద్యాయలు విద్యార్దులు పాల్గోన్నారు.

## రెండో రోజు నిరసన చేపట్టిన చేవూరు గ్రామస్తులు




**గుడ్లూరు, నవంబరు 29, ప్రభాతవార్త** గుడ్లూరు మండలం చేవూరు గ్రామంలో భూసేకరణ వ్యతిరేక పోరాట కమటీ ఆధ్వర్యంలో రెండో రోజు కూడా సర్వే బృందాన్ని రైతులు అడ్డుకున్నారు. గ్రామ సచివాల యం వద్ద, భూసేకరణ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా సీఐటీయు జిల్లా కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ 2013 ఆర్ఆర్ చట్టం ప్రకారం ప్రైవేటు, ప్రభుత్వ ఆధీనంలో నడిపే పరిశ్రమలకు, 70శాతం ప్రజలు ఆమోదం తెలుసుకోవాలని, కానీ ప్రజ లంతా వ్యతిరేకిస్తున్న ప్రభుత్వం బలవంతంగా భూములు తీసుకోవడం సరైంది కాదని, ప్రభుత్వాన్ని విమ ర్శించారు. చేవూరు, రావూరుగ్రామ ప్రజల అభిప్రాయాల ప్రకారం ప్రభుత్వం నడుచు కావాలని లేకుంటే ప్రజా పోరాటాలు ఉధృతం చేస్తామని ఆయన అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్య దర్శి మాట్లాడుతూ ప్రత్యేక సబ్ కలెక్టర్ సోమవారం రైతులతో మాట్లాడుతూ డిసెంబరు 5వ తేదీ గ్రామ సభ తరువాత సర్వే చేస్తామని చెప్పి మంగవారం సర్వే అదికారులను పంపడం సరైంది కాదని అన్నారు. పరిశ్రమల కోసం వేరే గ్రామాలను పరిశీలన చేయాల్సిందిగా కోరుతున్నామని, భూములు తీసుకుంటే ఇక్కడి రైతులు, కూలీలుగా మారిపోతారు, భూమిని నమ్ముకున్న కూలీలు, పనులు దొరక్క పస్తులత ఆకలి చావులు చస్తారని, పరిశ్రమల కోసం ప్రజలను బలి పశువులను చేస్తారా అని వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల కోసం రైతుల సంక్షేమం కోసం, ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, లేకుంటే ప్రజా పోరాటం తప్పదని హెచ్చరించారు. ఈ నిరసన శిబిరంలో పోరాట కమిట నాయకులు, మాజీ మండల అధ్య క్షులు పొటేళ్ల మురళి, ఎన్.వెంకటేశ్వర్లు, ఈ.బ్రహ్మయ్య, హరిబాబు, పిచ్చయ్య, రాజగోపాల్, శ్రీనివాసులు, శివాజి, లేళ్ళపల్లి అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నేతలకు అజీజ్ పరామర్శ



**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 29, ప్రభాతవార్త:** నెల్లూరు పార్లవమెంట్ టిడిపి అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్చార్జ్ అబ్దుల్ అజీజ్ మంగళవారం నెల్లూ రు రూరల్ టీడీపీ నాయకులను వారి ని వాసాలకు వెళ్లి పరామర్శించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం పొట్టేపాళెం గ్రామం లో గ్రామ టిడిపి నాయకుడు ఫిరోజ్ తల్లి అ నారోగ్యంతో వైద్యం పొందుతున్నారు. పొట్టే పాళెం వెళ్లివారి నివాసంలో వారిని పరామ ర్శించారు. ఆరోగ్య పరిస్థితి గురించి ఆరాతీశారు.అలాగే నెల్లూరు రూరల్ నియోజకవర్గం కొండ్లపూడి గ్రామం లో గ్రామ టీడీపీ మరో నాయకుడు ఒంటేరు విజయ్ తండ్రి అనారోగ్యంతో వైద్యం పొందుతున్నారు. కొండ్ల పూడిలోని వారి నివాసంలో వారిని పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. ఆయనతో పాటు జలదంకి సుధాకర్, ప్రశాంత్కుమార్, బాలకృష్ణ, పెంచలయ్య, శీనయ్య, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## తల్లి బిడ్డ సంరక్షణ తప్పనిసరి



**నెల్లూరు నవంబర్ 29, ప్రభాతవార్త-వైద్యం** బాలింతలకు, పురిటి పిల్లలకు సంరక్షణ కో సం తప్పనిసరిగా చర్యలు చేపట్టాలని జిల్లా పబ్లిక్ హెల్త్ నర్సింగ్ అధికారాణి జి.మం జు ల సూచించారు. మంగళవారం నగరం లోని కోటమిట్టలో ఉన్న డివైఎస్ఆర్ పట్టణ ఆరో గ్య కేంద్రంలో మొహమదాపురం, సీతా రా మపురం, కందు కూరు, మాచవరం ప్రాద మిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న ఆశ కార్యకర్తలకు ఈ ఆశ, తల్లిబిడ్డల సంరక్షణ, ఆరోగ్య కార్యకర్తల పనితీరు, లక్ష్యాల సాధ నపై మంజుల ఆధ్వ ర్యంలో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డిపిహెచ్ఎన్ఓ మంజుల మాట్లాడుతూ ఈ ఆశ యాప్ ప్రతి రోజు పనిచేస్తుందో లేదో చూసు కుని ఉదయం నుంచే లాగిన్ కార్యక్ర మాలు నిర్వహించి సా యంత్రం లాగ్అవుట్ అవ్వాలన్నారు. ఆశలు తప్పనిసరిగా గర్భిణీ నమోదు, బాలిం తల సంరక్షణ వ్యాధి నిరోధక టీకాలు, దాంతోపాటు అర్హులైన దంప తులను సందర్శించాలన్నారు. జన నాలు, మరణాలు, గ్రూప్ సమావేశాలు నిర్వహించి ఆరోగ్య అవగాహన సదస్సులు నిర్వహించాలని తెలి పారు. అంగన్వాడీ కార్యకర్తలు తల్లి బిడ్డల మరణాలు సంభవించకుండా ఉండేందుకు సకాలంలో పోష కాహారం వారికి అందుతుందో లేదో పరిశీలించాలన్నారు. గ్రామాల్లో, పట్టణ పరిసరాల పరిశుభ్రతపై ప్రజల కు అవగాహన కల్పించాలని ఆమెతెలియచేశారు. జిల్లా ఆరోగ్య విస్తరణ, బోధనాధికారి బెల్లం.నరసిం హరావు, డిసిఎం కె.సునీత, కమ్యూనిటీ ఆర్గనైజర్ తిరుప తయ్యలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాపులంతా ఐక్యమత్యంగా వుండాలి



**కావలి, నవంబరు 29 ప్రభాతవార్త** కాపులందరూ ఐక్యమత్యంతో వుండాలని కావలి మాజీ మున్సి పల్ ఛైర్మన్, ప్రముఖ సర్జన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్నాయుడు తెలిపారు. కావలి పట్టణం గొట్టిపాటి కళ్యాణ మండ పంలో జరిగిన కాపు నేతల సమావేశంలో కాపునాడు కావలి నియోజకవర్గ అధ్యక్షులు బండారు మహే ష్నాయుడును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాయుడు ముఖ్యఅతిధిగా పాల్గొని మాటా డారు. కాపుల సమస్యల పరిష్కారానికి అందరు పాటుపడాలన్నారు. స్వర్ణాంధ్ర ఎంటర్ ప్రైజస్ అధినేత, కొత్తగా కాపునాడు కావలి నియోజకవర్గ అధ్యక్షుడుగా బాధ్యతలు చేపట్టిన బండారు మహేష్నాయుడు నిత్యం పేదల కోసం సేవలు చేస్తుంటాడన్నారు. ఆయన స్వీయ నిధులతో పేదలకు అన్నదానం, వస్త్రదానం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాపునాడు కావలి నియోజకవర్గ అధ్యక్షులు మహేష్నాయుడు మాట్లాడుతూ తన పదవికి న్యాయం చేస్తానన్నారు. కాపు సామాజిక వర్గం కోసం అహర్నిశలు పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమంలో కాపు నేతలు, మాజీ మండలాధ్యక్షులు దామిశెట్టి పూర్ణచంద్రరావు, ప్రముఖ న్యాయవాది చింతాల వెంకట్రావు, అళహరి కొండయ్య, దామిశెట్టి సుధీర్నాయుడు, మండలి కృష్ణారావు, చలపతి,సురేష్, వెంకట సుబ్బయ్య, శ్రీను, కేశవరావు, రామకృష్ణ, ప్రముఖ రియల్టర్ ఎన్.యం.కె.నాయుడు, తదితర కాపు నేతలు పాల్గొన్నారు.

## ఆర్టీసి కార్మికుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి




**కావలి రూరల్, నవంబరు 29 ప్రభాతవార్త** ఎపిఎస్ఆర్టిసి కార్మికుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించి వారికి అండగా నిలవాలని నేషనల్ మజ్దూర్ యూనిటి అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కె.రమ ణరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేషనల్ మజ్దూర్ యూనిటి అసోసియేషన్ జిల్లా కౌన్సిల్ సమావేశం జిల్లా పరిధిలోని ఏడు డిపోలకు సంబంధించి జిల్లా అధ్యక్షులు డి.శ్రీనివాసులు అధ్యక్షతన మంగళవారం కావలి రెడ్క్రాస్ సమావేశ మందిరంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు కె.రమ ణరాజు ఆర్టీసిలోని పలు రకాలకు సంబంధించిన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసిపై అవలంభిస్తున్న విధానాలను తెలియజేశారు. పే పిక్సి టివ్లో లోపాలను సవరించి ఓటిలు, నైట్ అవుట్లు ఇవ్వాలన్నారు. అవసరమైన స్పేర్ పార్ట్స్ను తెప్పించాలన్నారు. గ్యారేజి సమస్యలను పరిష్క రిం చాలన్నారు. టిమ్ డ్యూటీలకు డ్రైవర్లను బలవంతంగా పంపటం మానుకోవాలన్నారు. ఎన్క్యాష్మెంట్, అరి యర్స్ వెంటనే ఇవ్వాలన్నారు. బస్సు సర్వీసులను పెంచాలన్నారు. ప్రభుత్వం దృష్టికి సమస్యలు తీసుకె ళ్లడం జరుగుతుందన్నారు. వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్యంయుఎ జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ జి.మాధవరావు, జోనల్ ప్రచార కార్యదర్శి జి.ఎన్.రావు, జిల్లా అధ్యక్షులు డి.శ్రీ నివాసులు, జిల్లా వర్కింగ్ అధ్యక్షులు టి.మురళీమోహన్రెడ్డి, జిల్లా కార్యదర్శి జె.వెంకటేశ్వర్లు, జిల్లా ప్రచార కార్యదర్శి మెలకయ్య, జిల్లా నాయకులు మీరామొహిద్దీన్, జిల్లా జాయింట్ సెక్రటరీ ఎ.బలరామిరెడ్డి, జిల్లా లోని ఏడు డిపోల అధ్యక్ష, కార్యదర్శులు, గ్యారేజి అధ్యక్ష, కార్యదర్శులు, ఆర్టీసి కార్మికులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటర్ల నమోదులో అక్రమాలను అరికట్టాలి



**నెల్లూరుకార్పొరేషన్, నవంబరు29 ప్రభాతవార్త:**త్వరలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగనున్న నేపద్యంలో ఓటర్ల నమో దులో భారీగా అక్రమాలు జరుగుతు న్నా యని వీటిని వెంటనే అరికట్టాలని కోరు తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా రెవె న్యూఅధికారికి మంగళవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్బంగా ఎన్నికల కమిటీ కన్వీనర్ ఎం.మోహనరావు మాట్లా డుతు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అధికార పార్టీ అభ్యర్ధి నిభందనలకు విరుద్దంగా కార్పొరేట్ విద్యాలయాల్లోని ప్రయివేట్ బోధనాసిబ్బందిని, అనర్హులైన వారిని ఓటర్లుగా నమెదు చేయిస్తునా న్నరని ఆరోపించారు. నూతనంగా దరఖాస్తు చేసుకున్న ఓటర్లును ఐఎస్ స్ధాయి అధికారితో వెరిఫికేషన్ చేయించాలని డిమాండ్చేశారు. పట్టబద్రుల ఓటర్ల నమెదులోసైతం నకిలీ సర్టిఫికేట్స్ను వినియోగించి ఓటర్లుగా నమెదు చేయించటం జరిగిందన్నారు. బిఎల్ఓల వెరిపికేషన్ లేకుండానే ఆయా ఓటర్ల లిస్టు జాబితాలు కనిపిస్తుందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో 2000నుండి 4000 వేల ఓట్లు ఉన్నాయని, అలా కాకుండా ప్రతి 1000 ఓట్లకు ఓ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటుచేయ్యాలని కోరారు. జిల్లా అధికారులు, ఎన్నికల అధికారులు దీనిపై స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల కన్వీనర్ ఆర్.నగేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగిని వివాహమాడిన వాలంటీర్

**వింజమూరు, నవంబర్29ప్రభాతవార్త:** వింజమూరు మం డలం ఊటుకూరు గ్రామ సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ఎస్.కె.మొబీనా అదే సచివాలయ పరిధిలో విధులు నిర్వహిస్తున్న యమునా రాంతోవివాహమైంది. ఈ విషయమై మొబీనా తల్లి దండ్రు లు ఉదయగిరి పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఊటు కూరు గ్రామ సచివాలయంలో సుమారు 3సంవత్సరాల క్రితం విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్గా మొబీనా విధులు ని ర్వహిస్తున్నారు. అదే గ్రామానికి చెందిన యమునారాం వాలంటీర్గా పనిచే స్తున్నాడు . ఈక్రమంలో యమునారాం తో మొబీనాకు పరిచయమైంది. ఆ పరిచయం ప్రేమగా మారడంతో ఇరువురి కుటుంబాల్లో వివాహానికి ఒప్పుకొనకపోవడంతో రెండురోజుల క్రితం నెల్లూరులోని నవబాల దు ర్గాదేవి గుడిలో వారిద్దరూ వివాహం చేసుకున్నారు . తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఊటుకూరు సచి వాలయానికి ఉదయగిరి పోలీసులు వచ్చి విచారించగా ఆమె సెలవులో ఉందని కార్యాల యానికి తెలియడం తో మొబీనాతో పోలీసులు ఫోన్లో మాట్లాడగా మొబీనా తామిద్దరూ మేజర్లని, తన ఇష్టప్రకారమే యము నారాంను వివాహం చేసుకున్నానని తెలిపారు. దాంతో పోలీసులు స్టేషన్కు రావాలని తెలిపారు. దాంతో సోమవారం వారిరువురు దుత్తలూరు పోలీస్స్టేషన్ వచ్చి తమ కుటుంబ సభ్యులతో ప్రమాదం ఉందని ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం ఈ విషయం ఊటుకూరులో చర్చనీయాంశంగా మారింది.

## విద్యార్దులతో ఎమ్మెల్యే విక్రమ్రెడ్డి సహపంక్తి బోజనం



**సంగం నవంబర్ 29 ప్రభాతవార్త** సంగం గురుకుల కళాశాలను ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్రెడ్డి పరిశీలించారు. బో జనం సమయంలో విద్యార్దినులతో కలి సి సహపంక్తి బోజనం చేశారు.ఈ సం దర్బంగా ఆయన మాట్లాడుతు ముఖ్య మంత్రి జగన్మోహన్రెడ్డి విద్యాభివృద్దికి పెద్ద పీట వేస్తున్నారని అన్నారు. మన భవిష్యత్తు తరానికి మనమిచ్చే విలువైన ఆస్తి చదువేనని అన్నారు. గురుకుల పా ఠశాలను సందర్శించిన ఎమ్మెల్యేకి వి ద్యార్దినులు మార్చిఫాస్టు చేస్తు ఘనంగా స్వాగతం పలికారు.గురుకుల పాఠశాలలో ఆయన విద్యార్దినులతో కొద్దిసేపు ముచ్చటించారు. ద్వితియ సంవత్సరం ఇంటర్ చదువుతున విద్యార్దినులకు పలు అంశాలపైన ఆయన అవగాహన కల్పించారు. ఐఐటి, ఎంబిబిఎస్ లాంటి ఉన్నత కోర్సులతోపాటు అన్ని రకాల కోర్సులకు మన ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్రెడ్డి పెద్ద పీట వేశారని చెప్పారు. ప్రతి విద్యార్దిని చిన్నతనం నుండే ఉన్నత చదువులు చదివి బంగారు భవిషత్తు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఈ కార య్రక్రమంలో



మండల పార్టీ కన్వీనర్ పులగం శంకర్రెడ్డి, కంటాబత్తిన రఘునాదరెడ్డి, సొసైటీ అధ్యక్షులు పందిళ్ల పల్లి శివకుమా ర్రెడ్డి,సర్పంచ్ శోభా బాలనాయుడు, కాకుమధుసూదన్యాదవ్, చంద్రారెడ్డి, చందు, ఫణేంద్రరెడ్డి, తమం డల కోఆప్షన్ మెంబర్ మనూ ్ర్,కరకంబాకం శంకరయ్య,వైస్ సర్పంచ్ గుర్రం నరేష్, విద్యాకమీటి ఛైర్మన్ మాదవ్,షబ్బీర్,షాను తదితరులు పాల్గోన్నారు.

## రక్తం దొరక్క ఏ ఒక్కరు మరణించకూడదు



**కావలి, నవంబరు 29 ప్రభాతవార్త** భా రతదేశంలో 2025 సంవత్సరం నాటికి రక్తం దొరకక ఎవరు మరణించకూడదన్న లక్ష్యంతో పాదయాత్ర చేస్తున్నట్లు ఢిల్లీకి చెం దిన కిరణ్వర్మ తెలిపారు. కావలి రెడ్క్రాస్ రక్త కేంద్రంలో మంగళవారం కిరణ్వర్మను ఘనంగా సత్కరించారు.ఈ సందర్బంగా ఆ యన మాట్లాడారు. రక్తదాన ప్రచారం కో సం 21వేల కిలోమీటర్ల పాదయాత్ర చేప ట్టానన్నారు. మయాంక్ అనే 12 సంవత్స రాల క్యాన్సర్ బాధితుడుకు సకాలంలో ప్లేట్లెట్స్ దొరకక చనిపోయాడన్నారు. ఈ సంఘటన తనను చలింపజేసిందన్నారు. దీంతో భార్యాబిడ్డలను వదిలి రక్తదానంపై అవగాహన కల్పించేందుకు పాదయాత్ర చేపట్టానన్నారు. కేరళలో ప్రారంభమైన పాదయాత్ర తమిళనాడు, కర్ణాటక, తెలంగాణాలలో పాదయాత్ర ముగించుకొని ఆంధ్రప్రదేశ్లో కొనసాగుతున్నానన్నారు. అందులో భాగంగా కావలికి రావడం జరిగిందన్నారు. కావలి లాంటి చిన్నపట్టణంలో అధునాతన హంగులతో రక్త కేంద్రం వుండటం తనకెంతో ఆశ్చర్యం కలిగిం చిందన్నారు. జాతీయ,రాష్ట్ర స్థాయిలలో గుర్తింపు పొందిన రక్తదాతలు, రక్తదాన ప్రేరేపకులను కావలిలో కలవడం తన అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో రక్తకేంద్ర కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ మాటా డుతూ భారతదేశంలో అవసరమైన రక్తంలో 60 శాతం మాత్రమే స్వచ్ఛంద రక్తదాతల నుండి సమ కూరు తుందన్నారు.అందువల్ల ఇటువంటి అవగాహన కార్యక్రమాలు అవసరమన్నారు. కిరణ్వర్మ చేపట్టిన పాద యాత్ర లక్ష్యం నెరవేరాలన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్క్రాస్ బాధ్యులు డాకారపు రవిప్రకాష్, దామిశెట్టి సుధీర్నాయుడు, గంధం ప్రసన్నాంజనేయులు, డాక్టర్ టి.కృష్ణారావు, డాక్టర్ నక్కా రేవంత్, డాక్టర్ నక్కా రమ్య, ఎజె మల్లేశ్వరరావు, నల్లిపోగు ప్రణీత్, బి.ఎస్.ప్రసాద్,అభిసాగర్, భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

## వెంకటవిగ్నేష్కి నేషనల్ పతకం



**ఆత్మకూరు, నవంబర్29 ప్రభాతవార్త:** ఆత్మకూరు పట్టణానికి చెందిన సారా వెంకటవిగ్నేష్ కరటం పాడు హైస్కూల్ ప్రధా నో పాధ్యాయుడు టి.శ్రీనివా సులు మను మ డు సౌత్ ఇండియా ఓపెన్ కరాట చాంపియన్ షిప్లో జాతీ యస్థాయి బంగారు పతకాన్ని ,ట్రోపిని కైవసం చేసుకు న్నా డు.ఈ చిన్నారి చెన్నై లో జరిగిన టోర్న మెంట్కు వివిధ రాష్ట్రాలనుంచి వచ్చి న పోటీ దారులను ఓడించి తన ప్రనతి భతో నేషన్ గోల్డ్ కప్ చాంపియన్షిప్ అం దుకున్నాడు.ఈ సం దర్బంగా పలువురు వీరిని అభినందిం చారు.

విగ్నేష్ గతనెలలో జరిగిన రాష్ట్ర స్థాయి టోర్నమెంట్లో ప్రధమస్థానం పొంది రెండు బంగారు పత కాలను కైవసం చేసు కున్నాడు.

వార్త
రిపోర్టర్స్ కావలెను
తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు నగరంలో... నెల్లూరు క్రైమ్, సంతపేట, దర్గామిట్ట,బారకాసు, కొండాపురం మండలంకు విలేకర్లు కావలెను.
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
వార్త కార్యాలయం, ఎ.కె.నగర్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, నెల్లూరు.
ఫోన్: 7675867756, 9347112031